## 2వ ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



2లో...


# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 30, మే 2023 | 16 పేజీలు






# మామిడి రైతుల కంట కన్నీరు

జగిత్యాల మామిడి మార్కెట్లో వ్యాపారుల మోసాలు

వాతవరణ పరిస్థితులతో మామిడి కాత తక్కువ

మార్కెట్‌కు మామిడి కాయలు తెచ్చి రేటు లేక ఆవేదన చెందుతున్న రైతులు

వ్యాపారుల సిండికేట్‌తో రైతులు మోసపోతున్న వైనం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త: ఆరుగాలం కష్టపడి మామిడి రైతులు పంటను మార్కెట్‌కు తెస్తే వ్యాపారులు సిండికేట్‌తో రేటు లేక కాయలను మార్కెట్‌లోనే వదిలి వెళ్లుతున్న పరిస్థితి జగిత్యాల మామిడి మార్కెట్‌లో నెలకొంది. గత మూడు సంవత్సరాల నుండి మామిడి రైతులు నష్టాలలో కొట్టి మిట్టాడుతున్నారు. గత రెండు సంవత్సరాలు కరోన కారణంగా మామిడి పంట రేటు లేక నష్టాలు పాలు కాగా ఈ సంవత్సరం మొదటి నుండి మంగు, నల్ల మచ్చలు పూత రాకపోవడం తదితర కారణాలతో మామిడి కాత చాల తక్కువగా వచ్చింది.

2లో...







## రామగుండంలో కలిసిరాని కమలనాథులు

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం భాజాపాలో జిల్లా నాయకత్వం మారినా రాజకీయ సమీకరణలు ఏమాత్రం మారినట్లు కనిపించడం లేదు. పెద్దపల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాయకులకు కార్యకర్తల సహకారం అందించడం లేదని భావించాల్సి వస్తుంది. దాదాపు రెండున్నర సంవత్సరాల క్రితం రామగుండం మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షునిగా పార్టీ అధిష్టానం నియమించారు.

2లో..

పారని నూతన అధ్యక్షుని పాచికలు

కొనసాగుతున్న పాత పొరపచ్చాలు

నూతన కమిటీపై సందిగ్ధత

ఇలాగే కొనసాగితే ఎన్నికలలో

ఏమి సాధిస్తారు ?






# మామిడి రైతుల కంట కన్నీరు



**మొదటి పేజీ తురువాయి..**

గత రెండు సంవత్సరాలు కరోన కారణంగా మామిడి పంట రేటు లేక నష్టాలు పాలు కాగా ఈ సంవత్సరం మొదటి నుండి మంగు, నల్ల మచ్చలు పూత రాకపోవడం తదితర కారణాలతో మామిడి కాత చాల తక్కువగా వచ్చింది. దీంతో మార్కెట్లో వ్యాపారులు సిండికేటు అయి రేటు పెట్టకపోవడంతో రైతులు ఎవరితో చెప్పుకోలేక తీవ్రంగా నష్టపోయి కన్నీరు మున్నీరు అవుతున్నారు. గతంలో జాతీయ మార్కెట్‌లో జగిత్యాల మామిడి చోటు దక్కింది.కొన్నేళ్లుగా దేశంలోని ఉత్తరాది రాష్ట్రాలోని వివిధ మార్కెట్లలో జగిత్యాల ప్రాంతానికి చెందిన మామిడి పండ్లకు మంచి గిరాకీ ఉండేది. ఉత్తర ప్రదేశ్, హర్యాన, చండీఘర్, రాజస్థాన్, ఢిల్లీ, ఆగ్రా,బంగ్లాదేశ్, కాశ్మీర్, మధ్యప్రదేశ్‌లతో పాటు, దక్షిణాదిన ఉన్న కేరళలోను జగిత్యాల మామిడికి మంచి గిరాకి ఉండడంతో లారీలలో, రైల్లలో రవాణ కాగా సుమారు ఏటా వందల కోట్ల రూపాయల వ్యాపారంతో ఉత్తర తెలంగాణాలోనే అత్యంత కీలకమైన మామిడి మార్కెట్‌గా జగిత్యాల మార్కెట్ మంచి పేరు ఉండేది.

**ఏటా వందల కోట్ల వ్యాపారం :** జగిత్యాల మామిడి మార్కెట్ సీజన్‌లో ఏటా వందల కోట్ల రూపాయల వ్యాపారం సాగుతుండేది. ఏప్రిల్ మధ్య వారం నుండి జూన్ చివరి వారం వరకు కొనసాగే సీజన్‌లో నిత్యం జగిత్యాల మార్కెట్ నుండి పెద్ద సంఖ్యలో మామిడి కొనుగోలు జరుగుతోంది. కొనుగోలు చేసిన మామిడిని దేశంలోని వివిధ ప్రధాన నగరాలకు రవాణ చేస్తున్నారు. గతంతో జగిత్యాల మార్కెట్ నుండి వంద ల కోట్ల రూపాయల వ్యాపారం సాగినట్లు మార్కెట్‌శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రతి సీజన్‌లో వందల లారీల మామిడి రవాణ అవుతుండేది.. జిల్లా నుండి ఆదిలాబాద్, చెన్నూర్, నిర్మల్, మంచిర్యాల, హుస్నాబాద్, పెద్దపల్లి తదితర ప్రాంతల నుండి రైతులు జగిత్యాల మామిడిమార్కెట్‌లో మామిడికాయల విక్రయాలు జరుపు తుండేవారు. జిల్లాలో అరవై వేల ఎకరాల్లో మామిడి తోటలు సాగులో ఉండగా, జగిత్యాల డివిజన్‌లోనే 70శాతం తోటలు ఉండటం గమనార్హం. దీంతో జగిత్యాల ప్రాంతం మామిడి పంటకు జిల్లాలోనే పేరుగాంచింది.

**వ్యాపారుల సిండికేట్‌తో రైతులకు తీవ్ర నష్టం..:** జగిత్యాల మార్కెట్‌లో సీజన్ ప్రారంభం అయిన నాటి నుండి మామిడి కాయలు చిన్నగా మచ్చలు ఉండడంతో కాయకు రేటు పెట్టడం లేదు. అంతే కాకుండా వ్యాపారులు సిండి కేట్ కావడం రైతులు తెచ్చిన మామిడి కాయలకు రేటు పెట్టక పోవడం జరుగుతుంది. మొదట రైతు మార్కెట్‌కు వచ్చి కొన్ని కాయలు వ్యాపారులకు చూపెట్టి విటికి ఎంత రేటు పెడుతవు అని అడిగి రేటు మాట్లాడుకోని పోయి మామిడి కాయలు తెచ్చినంక మొదట అనుకున్న రేటు వ్యాపారి పెట్టడం లేదు, దీంతో ఆ రైతు మామిడి కాయలను ఎమి చేయాలో తెలియక తక్కువ రేటుకు వ్యాపారులకు ఇచ్చిపోతున్నారు. వేరే వ్యాపారికి విక్రయిందామంటే అందరు సిండి కేట్ కావడంతో వేరే వ్యాపారి కోనే పరిస్థితి లేదు. దీంతో మామిడి రైతులు చేసేది లేక తక్కువ రేటుకు అమ్ముతున్నారు.కొందరు రైతులు మామిడి కాయలు మార్కెట్‌లోనే వదిలి వెల్లుతున్నారు,

**మార్కెట్‌లో సమస్యలు :** వందల కోట్లు కోట్ల రూపాయల వ్యాపారం నిర్వహించబడుతున్న జగిత్యాల మామిడి మార్కెట్‌లో సమస్యలు తిష్టవేశాయని చెప్పక తప్పదు. దేశంలోని వివిధ ప్రాంతాలకు సరుకు వెలుతున్నా ఇక్కడ మాత్రం రైతులు, వ్యాపారులకు ఇబ్బందులు తప్పడం లేదు.

**ధర నిర్ణయంలో వ్యాపారులదే హవా :** మామిడి కాయ ధర నిర్ణయంలో వ్యాపారులే కీలక పాత్ర పోషిస్తున్నారు. రైతులు, తోటల గుత్తదారులు కొన్ని కాయలను తీసుకొని మార్కెట్‌లోని వ్యాపారులను సంప్రదిస్తున్నారు. కాయలను పరిశీలించిన తదుపరి వ్యాపారులు ధర నిర్ణయం చేస్తున్నారు. ధర నిర్ణయం తదుపరి రైతులు, గుత్తదారులు కాయను తెంపుకొని వ్యాపారుల వద్దకు తీసుకొని వస్తుండగా, కాయ చిన్నగా ఉందని, తేమ ఉందని చెబుతూ నాలుగు నుండి ఐదుశాతం కోతను విధిస్తున్నారు. దీంతో రైతులు నష్టపోతున్నారు. బెంగన్ పల్లి కిలోకు 5 నుండి 15 ను చివరకు 20 రూపాయల వరకు దర పలికింది, ఈ రెండు రోజుల నుండి బెంగన్‌పల్లి మామిడి కాయలకు 28 నుడి 30 రూపాయలు రేటు పెడుతున్నారు. క్వింటాళ్లు కొనుగోలు చేసి 95 కిలోల కొనుగోలు చేసినట్లుగా చెబుతున్నారు. అలాగే 4శాతం క్యాష్ కటింగ్‌చేయడంతో రైతులు తీవ్రంగ నష్ట పోతున్నారు.

**ఓపెన్ మార్కెట్ కావాల్సిందే :** అడ్తీ మార్కెట్‌లాగా ఓపెన్ మార్కెట్ చేస్తే రైతులు లాభపడే అవకాశాలున్నాయి. రైతులు, గుత్తదారులు తమ కాయను మార్కెట్‌కు తరలించి, బహిరంగ వేలం నిర్వహిస్తే రైతులకు అధిక ప్రయోజనం చేకూరే పరిస్థితులున్నాయి. కాయను బట్టి ఇష్టపడే వ్యాపారులు వేలంలో పాల్గొనే అవకాశం తద్వార గిట్టుబాటు ధర లభించే అవకాశాలుంటాయి. అయితే ప్రస్తుతం మార్కెట్‌లో అందుకు విరుద్ధం పరిస్థితులున్నాయి. రైతులు వ్యాపారుల చుట్టు తిరిగి పంటను విక్రయించుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మార్కెటింగ్‌శాఖాధికారులు ఓపెన్ మార్కెట్ ఏర్పాటుకు ప్రయత్నాలు చేయాల్సిన అవసరం ఉంది.

**మార్కెట్ ఫీజ్ హుష్‌కాకీ ?**

కోట్ల రూపాయల వ్యాపారం నిర్వహించబడుతున్నా మార్కెట్‌కు మాత్రం అనుకున్న స్థాయిలో రుసుము రావడం లేదు వంద కోట్ల మామిడి కాలయను వ్యాపురులు కొనుగోలు చేశారు. కాగా మార్కెటింగ్‌శాఖ నిబంధనల ప్రకారం సరుకు కొనుగోలు విక్రయంపై సుంకం మార్కెట్‌కు చెల్లించాల్సి ఉంటుంది. అయితే వ్యాపారుల నుండి సుంకం వసూలు సరిగా అవుతున్న దాఖలాలు లేవు. గతం లో కూడ దాదాపు కోట్ల రూపాయల వ్యాపారం సాగిన మార్కెట్‌కు వచ్చిన ఆదాయం అతితక్కువగా ఉండటం గమనార్హం. ఈ లెక్కల ప్రకారం గమనిస్తే మార్కెట్ ఫీజు హుష్‌కాకీ అవుతోందన్న విషయం స్పష్టమవుతోంది.

**మార్కెట్‌లో అసౌకర్యాలు :** అతిపెద్ద మామిడి మార్కెట్‌గా గుర్తింపు పొందుతున్నా మార్కెట్‌లో అసౌకర్యాలు రాజ్యమేలుతున్నాయి. పక్కా షెడ్ల నిర్మాణం జరిగినప్పటికి అషెడ్లలో వ్యాపారులు ఉండడంతేదు కారణం తెలియదు. రైతులకు మౌళిక వసతులు లేవు, కూలీలకు ఎలాంటి వసతులేవు మంచినీరుకూడ లేక పోవడం తో రైతులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మామిడి మార్కెట్‌లో సౌకర్యాలు నెలకొల్పి, బహిరంగ మార్కెట్ విధానాన్ని ప్రవేశపెట్టి, మార్కెట్ ఫీజును పక్కాగా వసూలు చేస్తే రైతులు, వ్యాపారులు, ప్రభుత్వ శాఖల కు లాభాలు రావడంతో పాటు మామిడి అన్ని రకాలుగా అభివృద్ధి చెందే అవకాశం ఎంతగానో ఉంది.

**వ్యాపారులు,అధికారులు,ప్రజాప్రతినిధులు కుమ్మక్కు**

**నేరెళ్ల భూమారెడ్డి,జిల్లా రైతు వేదిక అధ్యక్షుడు జగిత్యాల**

జగిత్యాల మామిడి మార్కెట్‌లో వ్యాపారులు,ప్రజాప్రతినిధులు,అధికారులు కుమ్మక్కు కావడంతోనే మామిడి రైతులను అన్ని విధాలుగా మోసాలు చేస్తున్నారని అన్నారు.ఈ సంవత్సరం వాతావరణ పరిస్థితులల్లో మామిడి పూత రాలిపోవడం,మంగు,నల్లమచ్చలు రావడంతో మామిడి కాత దిగుబడి తక్కువ వచ్చిందన్నారు.మామిడి వ్యాపారులు తోటల వద్దకు వచ్చి రేటు ఎక్కువగా పెడుతామని కాయ తెంపుకొని మార్కెట్‌కు పోయిన తర్వాత రేటు ఒక కిలోకు 5 నుండి 13 రూపాయల లోపే పెడుతున్నారని,చేసేది లేక ఎంతకో కొంతకు కాయలను అమ్ముతున్నారని అన్నారు. మార్కెట్‌లో వ్యాపారులకు అద్దు అదుపు లేదని,ఇష్టమచ్చిన రేటు పెడుతూ మామిడి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని వ్యాపారులు,అదికారులు,ప్రజాప్రతినిదులు కుమ్మక్కు కావడం చేతనే మామిడి రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వెంటనే సంబంధిత జిల్లా అధికారులు చొరవ తీసుకొని మామిడి రైతులను ఆదుకోవాలని పేర్కొన్నారు.

**మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

**బోనగిరి సురేష్,రైతు జగిత్యాల**

మూడు సంవత్సరాల నుండి మామిడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, మామిడి తోట దున్నిన కూలీల,ఎరువులు,మందులు,డబ్బులు ఈ సంవత్సరం తోటలకు రాలేదని,వచ్చిన కొద్దిపాటి దిగుబడి వ్యాపారుల కుమ్ముక్కుతో రేటు లేక తక్కువ రేటుకు అమ్మడం,రేటు గిట్టుబాటు కాక కాయలు పడేసి రావడం జరిగిందన్నారు.కాగా మామిడి రైతులను ఆదుకోవాలని లేనిచో మామిడి రైతులు నష్టాలు భరించలేకపోతున్నారని మామిడి తోటలోని చెట్లను తొలగించే పరిస్థితి ఉన్నదని పేర్కొన్నారు.

# రామగుండంలో కలిసిరాని కమలనాథులు

**మొదటి పేజీ తురువాయి..**

ఆ తరువాత జిల్లా కమిటీని విస్తరించి, ఆమోదం కోసం రాష్ట్ర పార్టీకి ప్రతిపాదనలు పంపించగా, ఆయన నియమించిన కార్యవర్గంను రాష్ట్ర అధిష్టానం ఆమోదించలేదు. ఎదురు చూసి విసుగు చెందిన సొమారపు సత్యనారాయణ తన అధ్యక్ష పదవీకి రాజీనామా చేశారు. అయితే ఆ రాజీనామాను కూడా రాష్ట్ర నాయకత్వం ఆమోదించలేదు. అధ్యక్ష పదవీ రాజీనామాను ఆమోదించకుండా, ఇటు ఆయన సూచించిన కార్యవర్గంను ఆమోదించకుండా కాలయాపన చేశారు. ఇలా పద్దెనిమిది నెలల పాటు మాజీ ఎమ్మెల్యే సొమారపు సత్యనారాయణకు పట్ట పగలే చుక్కలు చూపించారు రాష్ట్ర నాయకత్వం. ఇంత కాలం నడిచిన రాజకీయ నాటకానికి రావుల రాజేందర్‌ను పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షునిగా నియమిస్తూ రాజకీయంగా మరో మలుపు తిప్పారు. నూతనంగా జిల్లా అధ్యక్షులుగా రాజేందర్ నియామకం ఏప్రిల్ మొదటి తేదీన జరిగింది. ఆయన నియామకం జరిగి రెండు నెలల కాలం అయ్యింది. ఇప్పటికి జిల్లా స్థాయిలో నూతన కార్యవర్గం నియామకం కాలేదు. అసలే ఎన్నికల సమయం, అందులో రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి రావాలని బిజెపి జాతీయ నాయకుల ఆదేశాల మేరకు రాష్ట్ర నాయకత్వం పార్టీ కార్యక్రమాలను విపరీతంగా విస్తృత స్థాయిలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడమే ప్రధాన లక్ష్యంగా భాజాపా అడుగులు వేస్తుంది. భాజాపా ఒక దశలో తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని అనేక వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంటే పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మరోసారి పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలను సంప్రదించకుండా మరో వివాద నిర్ణయం తీసుకున్నట్లు కనిపిస్తుంది. జిల్లా అధ్యక్షులు సీనియర్ నాయకులను కలుపుకొని పోకుండా ఆయన వేరు కుంపటి పడుతున్నట్లు కనిపిస్తుంది. తాజాగా రామగుండం అసెంబ్లీ నియోజక వర్గంలో కేంద్ర పశు సంపద, మత్స్య సంపదల శాఖల మంత్రి పురుషోత్తం రూపాల అసెంబ్లీ ప్రభాస్ యోజన కార్యక్రమం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే లాంటి ప్రముఖ నాయకులు గోదావరిఖని ప్రాంతంలో ఉండి కూడా కార్యక్రమానికి హాజరు కాకపోవడం నాయకత్వం మధ్య ఉన్న అఘాదాన్ని మనకు అర్థమయ్యేలా చేస్తుంది. రామగుండం నియోజక వర్గంలో 262 బూత్‌లు ఉన్నాయి. అంటే బూత్‌కు ఒక ఇన్‌ఛార్జి చొప్పన కనీసం 260 మంది ఉండాల్సిన ఆ సమావేశంలో వంద మంది కూడా హాజరు కాలేదంటే ఇక మనకు నాయకత్వం యొక్క లోపం స్పష్టంగా కనిపిస్తుంది. ప్రస్తుత జిల్లా నాయకత్వం సీనియర్ నాయకులను సమన్వయం చేయడం లేదు. పార్టీ క్యాడర్‌ను కూడా కలవడం లేదని కనిపిస్తుంది. అలాగే ఇటీవల కాలంలో కురిసిన అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను పరామర్శించి, తడిసి ముద్దయిన ధాన్యాన్ని కల్లాల వద్దకు పరిశీలించి, వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి, కాసిపేట లింగయ్య, కౌశిక హరి తదితర నాయకుల ఆధ్వర్యంలో దాదాపు యాభై అరవై మంది ఒక జట్టుగా వారం రోజులపాటు జిల్లా వ్యాప్తంగా తిరిగిన నాయకులతో జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్ లేకపోవడం నాయకుల మధ్య ఉన్న పొరపచ్చాలు మనకు స్వయంగా కనిపిస్తుంది. రామగుండం ప్రాంతంలో భాజాపా రాష్ట్ర స్థాయిలో తీసుకునే నిర్ణయాలు తీసుకుంటున్నారు. అవి కార్యకర్తల ఆమోదించడం లేదని పరిశీలకులు కూడా భావిస్తున్నారు. రామగుండం ప్రాంతంలో కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకొని, వారి అభిప్రాయాలను కూడా కొంత వరకు పరిగణలోకి తీసుకోవాలని, మె జారిటీ కార్యకర్తలు, సీనియర్ నాయకులు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా కార్యకర్తలను సమన్వయపరచడం, కార్యకర్తల మనోభావాలను గమనించి ఆచి తూచి అడుగులు వేయాలని పార్టీ అధిష్టాన వర్గాన్ని కోరుతున్నారు.



# 2వ ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా నిర్వహించాలి

**మొదటి పేజీ తురువాయి..**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో 2వ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ అన్నారు. ఆదివారం రాత్రి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తహశీల్దార్లతో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2వ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అధికారుల సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 1 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న బూత్ స్థాయి అధికారులు జూన్ 23 వరకు ఇంటింటి సర్వే నిర్వహించి అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండే ఓటర్ల వివరాలు నమోదు, చనిపోయిన, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వలస ఓట్ల తొలగింపు మొదలగు కార్యక్రమాలు పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. జూన్ 24 నుంచి జూలై 24 వరకు పోలింగ్ కేంద్రాల పరిశీలన, ఓటరు జాబితాలో సవరణలు మొదలగు పనులు పూర్తి చేసి, ఆగస్టు 2న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేయాలని కలెక్టర్ తెలిపారు. ఆగస్టు 2 నుంచి ఆగస్టు 31 వరకు ఓటరు జాబితాపై అభ్యంతరాలు, నూతన ఓటరు దరఖాస్తులను స్వీకరించాలని, 2శని, ఆదివారాలు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక క్యాంప్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీఓ వెంకట మాధవ రావు, మంథని ఆర్డీఓ కె.వీరబ్రహ్మాచారి, తహశీల్దార్‌లు, ఎన్నికల డిటి ప్రవీణ్ తదితరులున్నారు.

# రైతుల కష్టాన్ని మిల్లర్లు దోచుకుంటున్నారు

## పట్టించుకోని ప్రజాప్రతినిధులు,అధికారులు

## జగిత్యాల డిసీసీ అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్

పెగడపల్లి, ప్రభాతవార్త :

కటింగ్ పేరిట రైతుల కష్టాన్ని మిల్లర్లు దోచుకుంటున్నారని, దోచుకుంటున్న మిల్లర్లను అడిగే నాథుడు లేడని జగిత్యాల డిసీసీ అధ్యక్షులు లక్ష్మణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో 40 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం ఏమి చేసిందని మంత్రి అన్నారని. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కోసం రుణమాఫీ ఏక కాలంలో చేసిందని, ఉచిత విద్యుత్ ప్రారంభించిందని, సబ్సిడీ విత్తనాలు అందించిందని. రైతుల కోసం ప్రాజెక్టులు కట్టిందని, రైతులకు వరి ధాన్యాన్ని కటింగ్ లేకుండా మద్దతు ధర అందించిందని ఇంత చేసిన రైతులకు ఏమి చేయలేదని మంత్రి వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు, వరద కాలువ ప్రారంభించింది



కాంగ్రెస్ ప్రభుత్వాలు కాద అన్నారు. రివర్స్ పంపింగ్, కాళ్వేరం ప్రాజెక్టు అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం వరద కాలువ లేకపోతే ఎలా చేసేదన్నారు. రైతులకు రుణ మాఫీ చేసానని ఎన్నికలలో హామీ ఇచ్చిన ప్రభుత్వం ఎన్నికలు దగ్గర పడుతున్న ఇప్పటి వరకు పూర్తి స్థాయితో రైతులకు రుణ మాఫీ చేయలేదన్నారు. రైతులు గమనిస్తున్నారని అన్నారు. రైతులకు కటింగ్ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. లేని యెడల కాంగ్రెస్ పార్టీ అధ్వ ర్యంలో పెద్ద ఎత్తున రైతులతో నిరసన తెలుపుత మన్నారు. ఈ కార్యక్రమంలో నంచర్ల ,లింగా పూర్ సర్పంచ్‌లు గోలి మహేందర్ రెడ్డి, ఈరెల్లి శంకర్, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ ఒరుగల శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయభాస్కర్, డైరెక్టర్ తోట మల్లేశం, నాయకులు పూసాల తిరుపతి, సుధీర్, కదారి తిరుపతి తదితరులు ఉన్నారు.

## రాజన్న క్షేత్రం భక్తజన సంద్రం...

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్నీ కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్వామివారి దర్శనానికి 6 గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడెమొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కళ్యాణాలు సత్యనారాయణ వ్రతాలులో పాల్గొన్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో పార్కింగ్ ప్రదేశం వాహనాలతో నిండిపోయింది. దాదాపు 25 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఇంపాక్ట్‌లో ప్రతిభ చూపిన గసికంటి సోనియా కుమార్

చొప్పదండి ప్రభాతవార్త:

ఇంపాక్ట్ సంస్థ ఆధ్వర్యంలో 500 మందికి 30 రోజుల పాటు ఆన్‌లైన్ ద్వారా ఉపన్యాస, వ్యక్తిత్వ వికాస నైపుణ్యాతల్లో శిక్షణ ఇవ్వగా అందులో అత్యుత్తమ ప్రతిభ చూపిన 60 మందికి ఆన్‌లైన్ ద్వారా రెండు రోజుల పాటు కరీంనగర్ తారక హోటల్ నందు శిక్షణ ఇవ్వగా అందులో తాను ఒక్కర్ని అని ప్రత్యేకత చూపిన సోనియా చొప్పదండి మండలపరిధిలోని రాగంపేట గ్రామానికి చెందిన గసికంటి సోనియా కుమార్ గుర్తింపు పొందారు. తాను అడ్వకేటుగా ప్రాక్టీస్ చేస్తూ ఇంపాక్ట్ ట్రైన్ ది ట్రైనర్ షాప్ ప్రోగ్రాంలో ఇంపాక్ట్ ఫౌండర్ గంప నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో రెండు రోజులపాటు శిక్షణలో మెరుగైన ప్రదర్శన కనబర్చినారు. తనుతోపాటు మరికొంతమంది చొప్పదండి మండలానికి చెందిన కొత్తపల్లి శ్రీనివాస్, జ్యోత్స్న, సాయికుమార్‌లు పాల్గొన్నారు. ఇంపాక్ట్ ట్రైనర్ వెంకటరావు, రవి కుమార్, రాజేందర్, చేతులమీదుగా జ్ఞాపకను, ప్రశంసపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణలో తనకు అన్ని విదాల సహ కరించిన మెంటర్స్ సతీష్, అర్జున్, అనిత, గీత లకు కృతజ్ఞతలు తెలిపారు.




## కుమ్మరి గుడిని అభివృద్ధి చేయాలి..

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడలో మొదటి దేవాలయమైన కేదారేశ్వరస్వామివారు కొలువై ఉన్న కేదారేశ్వరస్వామి ఆలయం (కుమ్మరి గుడి)ని అభివృద్ధి చేయాలని స్థానిక భక్తులు కోరుతున్నారు. రాజన్న ఆలయానికి భక్తుల రద్దీ ఎక్కువగా ఉన్న సమయంలో చాలా మంది స్థానిక భక్తులు కుమ్మరి గుడికి విచ్చేసి కేదారేశ్వరస్వామివారిని దర్శించుకుంటారు. నిత్యం స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు సైతం ఉన్నారు. అయితే ఈ ఆలయంలో హుండీలు లేకపోవడం వల్లనే శిథిలావస్థకు చేరుకుందని భక్తులు పేర్కొంటున్నారు. కేవలం శివరాత్రి రోజున నాలుగైదు గేట్లు పెట్టి రెండు మూడు టెంట్లు వేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప పట్టించుకునే నాథుడే లేడన్నారు. ఇప్పటికే స్థానిక ప్రజలే పలు మరమ్మతులు చేయిస్తుంటారన్నారు. ఆలయంపై రెండు మూడు చోట్ల రావి చెట్లు పెరగడం వలన భవిష్యత్తులో ఆలయం శిథిలావస్థకు చేరే అవకాశం ఉందని అందువల్ల అధికారులు స్పందించి కేదారేశ్వరస్వామివారి ఆలయాన్ని అభివృద్ధి చేయాలని భక్తులు కోరుతున్నారు.

## రెడ్ల ఆత్మీయ సమ్మేళనం వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

రామడుగు ప్రభాతవార్త:

మండల పరిధిలోని వెదిర గ్రామంలో తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జూన్ 6న జిల్లా కేంద్రం కరీంనగర్‌లో నిర్వహించే హలో రెడ్డి...చలో కరీంనగర్ పేరుతో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనం వాల్‌పోస్టర్‌ను రెడ్డి సంఘాల ఐక్యవేదిక నాయకులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ రెడ్డి సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు వంచ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి రెడ్డి కుల బాంధవులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం 2018 లో మేనిఫెస్టో ప్రకటించిన రెడ్డి కార్పోరేషన్ నేటికి ఏర్పాటు చేయకుండా ఆది వేస్తుందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రెడ్డి ఐక్యవేదిక




రాష్ట్ర కార్యదర్శి దొడ్డ లచ్చిరెడ్డి,వెదిర గ్రామరెడ్డి సంఘం అధ్యక్షులు వంగల భూమిరెడ్డి, రెడ్డి సంఘాల నాయకులు గిరి శ్రీనివాస్ రెడ్డి, పన్యాల అశోక్ రెడ్డి, వంచ రాజిరెడ్డి, రాళ్లబండి శ్రీనివాస్ రెడ్డి, రాళ్లబండి సంతోష్ రెడ్డి, దొడ్డ లచ్చిరెడ్డి, తిరుపతి రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, ఎడవెల్లి రాజిరెడ్డి, రాంగోపాల్‌రెడ్డి, వంచ రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షునిగా దీకొండ కుమారస్వామి

చొప్పదండి ప్రభాతవార్త:

తెలంగాణ అంబేద్కర్ సంఘం చొప్పదండి మండల అధ్యక్షులుగా దీకొండ కుమారస్వామి, చొప్పదండి మండలం రాగంపేట గ్రామానికి చెందిన దీకొండ కుమారస్వామిని తెలంగాణ అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులుగా నియమిస్తూ కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంటి శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా దీకొండ కుమారస్వామి మాట్లాడుతూ మీరు నాపై పెట్టిన బాధ్యతను నా స్వలాభం కోసం కాకుండా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్య పరుస్తూ జిల్లా, రాష్ట్ర ఆదేశానుసారం మలచుకుని విధి నిర్వహణను సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇరుగురాల ఆనందం, జిల్లా అధ్యక్షులు లంక రవీందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చంటి శ్రీనివాస్, చొప్పదండి నియోజక వర్గ అధ్యక్షులు జెట్టిపల్లి అనిల్‌కుమార్‌కు ఈసందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

చందుర్తి, ప్రభాతవార్త :

చందుర్తి మండల కేంద్రానికి చెందిన మేడిశెట్టి సతీష్ అనే వ్యక్తి ఎలాంటి అనుమతి లేకఉండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా సోమవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు చందుర్తి ఎస్ఐ జిల్లెల్ల రమేష్ తెలిపారు. రెవెన్యూశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. ప్రతిఒక్కరూ సంబంధిత రెవెన్యూశాఖ నుండి తప్పనిసరిగా ముందస్తుగా అనుమతి తీసుకున్న తర్వాత ఇసుక రవాణా చేయాలన్నారు. ఎలాంటి రాయల్టీలు చెల్లించకుండా ప్రభుత్వ ఆదాయానికి నష్టం కలిగించే విధంగా ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రమేష్ తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత

చౌటుప్పల్, మే 29 ప్రభాతవార్త

చౌటుప్పల్ విశ్వకర్మ మనుమయ సంఘం సభ్యుడు దేవరకొండ బాబుచారి ప్రమాదానికి గురై చికిత్స పొందుతున్నాడు. ఈ విషయంపై విశ్వకర్మ మనుమయ సంఘం తమవంతు సహాయంగా సమకూర్చిన రూ.8 వేలను సంఘం అధ్యక్షులు పంతంగి మధనాచారి సోమవారం పరామర్శించి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి దేవర కొండ నవీన్‌చారి, కోశాధికారి కాసోజు వీరా చారి, పోలోజు శ్రీధర్‌చారి, బొల్లోజు రవికుమార్, పంతంగి నగేష్, పంతంగి శివకుమార్, పోలోజు నర్సింహాచారి, కాసోజు కనకాచారి తదితరులున్నారు.



## సీఎం కప్ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్‌లో సెమీ ఫైనల్‌కు చేరిన జిల్లా మహిళల జట్టు

నల్లగొండ టౌన్, మే 29 ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ క్రీడా ఉత్సవాల్లో నల్లగొండ జిల్లా మహిళా ఫుట్‌బాల్ జట్టు సైమీ ఫైనల్‌కు చేరుకుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొమ్మపాల గిరిబాబు తెలిపారు. జిల్లా మహిళా ఫుట్‌బాల్ క్రీడాకారులు అద్భుతమైన ఆట తీరుతో సెమీఫైనల్ చేరుకోవడం జిల్లాకే గర్వకారణమన్నారు.

## సిపిఎం, సిఐటియు నాయకుల ముందస్తు అరెస్టు

చిట్యాల, మే 29 ప్రభాతవార్త



సమస్యల పరిష్కారం కోసం హైద్రాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాకు వెళ్తున్న ఐకెపి, వివోఏలను అడ్డుకోవడమే కాకుండా సిపిఎం, సిఐటియు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేయడం విచారకరమని జిట్ట నగేష్, నారబోయిన శ్రీనివాసులు అన్నారు. సోమవారం తెల్లవారుజామున ఐదు గంటలకు తమ ఇండ్ల వద్దకు పోలీసులు వచ్చి అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకెళ్లడం అన్యాయమన్నారు. నెల రోజులకు పైగా సమ్మె చేస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం వివోఏల న్యాయమైన కోర్కెలను తక్షణమే పరిష్కరించాలని లేని యెడల ఆందోళన, పోరాటాలు ఉధృతంగా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఆర్థిక సహాయం అందజేసిన మున్సిపల్ చైర్మన్

చిట్యాల, మే 29 ప్రభాతవార్త



పట్టణంలోని 8వ వార్డుకు చెందిన జిట్ట లింగమ్మ ఇటీవల మృతి చెందారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి సోమవారం లింగమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జిట్ట బొందయ్య, జిట్ట చంద్రకాంత్, ఎండి శుకుర్, దాసరి నరసింహ, జయారపు శివ, జిట్ట రమేష్, చిత్రగంటి ప్రవీణ్, గ్యార ఇస్తారి, నర్రా భిక్షంరెడ్డి, సంతు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించండి - ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి, మే 29 ప్రభాతవార్త

క్రిమిసంహారక మందు సేవించి ప్రాణాపాయ స్థితిలో పడిన బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన చిరుమర్తి బాలరాజును చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలించిన విషయం తెలుసుకున్న స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆస్పత్రికి వెళ్ళి ఆయనను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రియాజమాన్యాన్ని కోరారు. రోడ్డు ప్రమాదానికి గురై అదే ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కట్టంగూరు మండలం మునుకుంట్ల గ్రామానికి చెందిన చిలుముల రవి, పన్నాల నరేష్‌లను కూడా పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# బహుజన సమాజ్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం

వేములపల్లి, మే 29 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా ప్రతిరేఖ విధానాలను ఎండగట్టి బహుజన సమాజ్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు పుట్టల దినేష్ ఇంచార్జి కుందార రమేష్‌లు అన్నారు. నాలుగేళ్లుగా బిసిలను పట్టించుకోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లక్ష రూపాయల సబ్సిడీ ఇస్తున్నట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. 70 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో బిసిలను ఏనాడు కూడా పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నఫలంగా బిసిల పట్ల ప్రేమ చూపుతూ లక్ష రూపాయల సబ్సిడీ పథకాలు ఎందుకో ఇస్తున్నారో ఆలోచించాలన్నారు. బిసిల పట్ల అంత ప్రేమే ఉంటే దామాషా ప్రకారం సీట్లు



ఇవ్వాలనే ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం లక్ష రూపాయల సబ్సిడీతో బిసిల నోరుమూపించానుకోవడం ప్రభుత్వ పెద్దల అమాయకత్వానికి నిదర్శనం అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి తొమ్మిదేళ్ల గడుస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా మరో కొత్త నాటకానికి తెర తీయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూం ఇల్లు, నిరుద్యోగ భృతి, ఉద్యోగ నోటిఫికేషన్లు ఎన్నో సమస్యలు ఎన్నో హామీలు కళ్లముందు కనపడుతున్నా మరొక కొత్త హామీ ఇచ్చి బిసిలను మోసం చేయడమే లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఎన్ని మాయ మాటలు చెప్పినా ఇచ్చిన వన్నీ ఉచిత హామీలే అని ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. ఈకార్య క్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ గాలిబ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి చేరవేయాలి

వేములపల్లి, మే 29 ప్రభతవార్త

ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్రంలోని బిజెపి సర్కారు అమలుచేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను కార్యకర్తలు ఇంటింటికి తీసుకొని వెళ్లి పార్టీ బలోపేతం చేసేందుకు కృషిచేయాలని బిజెపి మిర్యాలగూడ నియోజకవర్గ ప్రబారి గంగిడి లచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు సాదినేని శ్రీనివాసరావు అన్నారు. సోమవారం వేములపల్లి మండల కేంద్రంలోని బిజెపి కార్యలయంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు చిర్ర సాంబమూర్తి యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు కొండేటి సరిత, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదమాం వెంకన్న, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు సీతారాంరెడ్డి, బిజెవైఎం అసెంబ్లీ కన్వీనర్ పెదమాం భరత్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు పందిరి భాగ్యమ్మ,



ప్రధాన కార్యదర్శి పుట్టల సందీప్, శ్రీరామోజు రవి, మల్లికంటి రమేష్, పేరబోయిన సైదులు, చింతకాయల సైదులు, పురుషోత్తం, చెవుల వెంకటయ్య, అంకెపాక అంజయ్య, మహేష్, నాగేంద్రమ్మ, బడుగుల భాగ్యరాజు, సక్కని ఉపేందర్, శ్రీకాంత్‌రెడ్డి, కందాటి రమేష్‌రెడ్డి, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## కోలాట బృంద మహిళలకు నగదు చీరలు పంపిణీ

వేములపల్లి, మే 29 ప్రభాతవార్త



మండలంలోని మొల్కపట్నం గ్రామంలోని వెంకటేశ్వర కోలాట బృందం మహిళలకు సోమవారం ఎన్‌బిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోలాట బృందంలోని ప్రతి మహిళకు రూ.750 రూపాయల విలువగల 27మందికి రూ.20250విలువగల చీరలతో పాటు రూ.5000నగదు అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి నామిరెడ్డి రవీనా కరుణాకర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పందుల జానకి రాములు, విద్యాకమిటీ చైర్మన్ నాగరాజు కానుగు రాములు, భారీ లింగయ్య, బోల్లపల్లి సైదులు, సైదులు, హరీష్, వి.బాలస్వామి, పి.సైదులు, బి.వెంకటరమణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వేతనాలను పెంచాలి

నార్కట్‌పల్లి, మే 29 ప్రభాతవార్త



తమ జీతాలను సకాలంలో చెల్లించాలని, చాలీ చాలని జీతాలతో జీవనం కొనసాగించడం భారమవుతుందని ప్రభుత్వం సానుకూలంగా స్పందించి జీతాలను పెంచాలని కోరుతూ మండలంలోని యల్లారెడ్డి గూడెం గ్రామ పంచాయితీ సిబ్బంది గ్రామ సర ్పంచ్ మేడి పుష్పలత శంకర్‌కు మొమోరాండంను సమర్పించారు. తమ వినతిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళాలని వారు కోరారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు మరియు గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

## మాడ్గులపల్లి టోల్‌ప్లాజా వద్ద విఓఎల ఆందోళన

### భారీగా నిలిచిపోయిన వాహనాలు,ట్రాఫిక్ జామ్

మాడ్గులపల్లి, మే 29 ప్రభాతవార్త



తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గత 43 రోజులుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట నిరవధిక దీక్షచేస్తున్న విఓటలు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు హైద్రాబాద్ ఇందిరాపార్కులో జరిగే ధర్నాలో పాల్గొనేందుకు ఆర్‌టిసి బస్సులలో వెళ్తుండగా పోలీసులు మాడ్గులపల్లి టోల్ ప్లాజా వద్ద అడ్డగించారు. విఓఎల ఆందోళనకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మిర్యాలగూడ మాజీ ఎంఎల్ఏ జూలకంటి రంగారెడ్డి సంఘీభావం ప్రకటించారు. విఓఎల ఆందోళనతో టోల్‌ప్లాజా వద్ద వాహనాలు భారీగా నిలిచిపోయాయి. దీంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

## పార్టీ నాయకుణ్ణి పరామర్శించిన ఉషయ్య

నార్కట్‌పల్లి, మే 29 ప్రభాతవార్త



కంటి గాయంతో బాధపడుతున్న మండలంలోని పల్లె పహాడు గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్మెకొలను రాంరెడ్డిని మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య సోమవారం పరామర్శించి ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఉపసర్పంచ్ శంకర్, మాజీ సర్పంచ్ సత్తమ్మ, వార్డు సభ్యులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# జగిత్యాల వార్త

## పిఎఫ్ సదుపాయాల అవగాహన శిబిరం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :




పిఎఫ్ ఖాతాదారుల సమస్యల పరిష్కారం కోసం పిఎఫ్ కార్యాలయం కరీంనగర్ రీజియన్ ఆధ్వర్యంలో రీజినల్ పిఎఫ్ కమిషనర్ ఎస్ తానయ్య ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలోని సూర్య హైస్కూల్ నిధి ఆప్కే నికెట్ 2.0 కార్యక్రమంలో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.రామాచారి మాట్లాడుతూ ప్రతినెల 27వ తేదినా ఈ అవగాహన కార్యక్రమం నిర్వహించి సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు.ఇట్టి సేవలను పిఎఫ్ ఖాతాదారులు ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్లు పవన్ కుమార్,రమేష్,పలువురు పిఎఫ్ ఖాతాదారులు పాల్గొన్నారు.

## సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమం

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని బసంతనగర్ వర్కర్స్ క్లబ్‌లో సోమవారం సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పుట్నూర్, బసంతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన మెడికల్ ఆఫీసర్లు సరళ, హరిత, సాయిసూర్య నేతృత్వంలో ఎఎన్ఎంలకు, ఆశా వర్కర్లకు సిపిఆర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రమాదంలో ఉన్న వారికి సిపిఆర్ ఏ విధంగా నిర్వహించాలనే దానిపై వైద్యులు వివరించారు. మనుషుల ప్రాణాలు చాలా విలువైనవి కాబట్టి ప్రతీ ఒక్కరూ సిపిఆర్‌పై అవగాహన పెంచుకోవాలని, ప్రాణాలను రక్షించాలని, అది మనం చేసే పెద్ద ఉపకారమని డాక్టర్ సాయి సూర్య అభిప్రాయ పడ్డారు. ఎంపిడిఓ లలిత తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.

## బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జూన్ 4న ఛలో కొత్తగూడెం

### - ఎఐటియుసి ఆర్జీ I బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జూన్ 4న కొత్తగూడెంలో జరిగే సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జిడికె 1వ ఇంక్లయిన్‌లో కార్మికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పదకొండవ వేజ్‌బోర్డు ఒప్పందం పరిష్కారం కోసం ఎఐటియుసి కృషి చేసిందని, కార్మికులకు లాభం చేకూర్చే ఒప్పందం చేసుకోవడం జరిగిందని అన్నారు. జూన్ 4న కొత్తగూడెంలో జరిగే సిపిఐ ప్రజా గర్జన బహిరంగ సభలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు ఎం.ఎ.గౌస్, మానాల శ్రీనివాస్, కలవేని రాజేష్, ఉప్పులేటి తిరుపతి, ఆర్జీ 1 బ్రాంచి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు శనిగల శ్రీనివాస్ తదితరులున్నారు.

## జగిత్యాలలో ఘనంగా టిపిటిఎఫ్ ఆవిర్భావ వేడుకలు

జగిత్యాల,ప్రభాతవార్త :




తెలంగాణ ప్రొగ్రెసివ్ టీచర్స్ ఆవిర్భావ వేడుకలు సోమవారం జగిత్యాలలో ఘనంగా జరిగాయి.టిపిటిఎఫ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోగ రమేష్ అధ్యక్షతన జరుగగా ధరూర్ క్యాంపు కార్యాలయంలో టిపిటిఎఫ్ జెండా ఆవిష్కరించి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా బోగ రమేష్ మాట్లాడుతూ 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం ఎపిటిఎఫ్ నుంచి టిపిటిఎఫ్ ఏర్పాటు అయ్యిం దన్నారు. ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేశామ న్నారు. అవసరమైన సమయాల్లో ఉమ్మడి ఉద్యమాలను చేపట్టి చురుకైన పాత్ర పోషించా మన్నారు. సామాజిక స్పృహ,చైతన్యం కల్గిన ఏకైక సంఘం టిపిటిఎప్ అని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని రమేష్ అన్నారు.ఎప్పటికీ టిపి టిఎఫ్ వారసత్వాన్ని టిపిటిఎఫ్ కొనసా గిస్తుందని అన్నారు.రాష్ట్రంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో బలమైన ఉపాధ్యాయ ఉద్యమాలను నిర్మించ వలసిన అవసరం ఉందని రమేష్ అన్నారు.వేసవి సెలవులు ముగియక ముందే బదిలీలు, పదోన్నతులు కల్పించాలని,బదిలీలు చేయలేని పక్షంలో కనీసం ఆడ్ హాక్ పద్ధతిలో పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.సిపిఎఫ్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,పెండింగ్‌లో ఉన్న డిఏలు ఇతర బిల్లులు వెంటనే మంజూరు చేయాలని రమేష్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్య క్షులు బోగ రమేష్,ప్రధాన కార్యదర్శి కొక్కుల రాంచంద్రం,సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు సుధ రాజేంధర్,రాష్ట్ర అడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్,జిల్లా ఉపా ధ్యాక్షులు సిహెచ్‌వి సత్య ప్రకాష్, కూర గాయల చంద్రశేఖర్,ఎడ్ల గోవర్ధన్,జిల్లా కార్య దర్శులు ఎ.లక్ష్మినరసయ్య,రాచమల్ల మహేష్, అప్పాల గంగయ్య, వేముల సుధాకర్,ఎండి ఫక్రుద్దీన్, వివిధ మండలాల బాధ్యులు చీర్నేని రాజిరెడ్డి, గొల్లపల్లి సత్యనారాయణ,చిలుక రవీంధర్, కొత్త రామ్‌కుమార్,లావుడ్య రాజయ్య, చిలువేరి కృష్ణ రాజన్,ఎక్కలదేవి రవి,మిట్టపెల్లి రాజ శేఖర్, గుగులోతు రాజేష్, అశోక్, సంతోష్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై కుక్కల దాడి

ధర్మపురి,ప్రభాతవార్త :



ధర్మపురి మండల కేంద్రానికి చెందిన ఓ బాలికపై కుక్కలు దాడి చేయడంతో బాలికకు తీవ్ర గాయాలయ్యాయి.స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.ధర్మపురి చెందిన బొల్లారపు ఐశ్వర్య అనే చిన్నారి ఇంటి ముందు ఆడుకుంటుండగా కుక్కలు దాడి చేశాయి.దాంతో ఆమెకు ముఖంపై గాయాలు అయ్యాయి.వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,అక్కడి నుండి జగిత్యాల ఆసుపత్రికి తరలించారు.

## ఈపిఎఫ్‌పై అవగాహన సదస్సు

పాలకుర్తి, ప్రభాతవార్త.

కేశోరాం కర్మాగారంలో సోమవారం ఈపిఎఫ్ఓపై ఈపిఎఫ్ అధికారులు




సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈపిఎఫ్ఓ అధికారి ఏనుడు మోహన్ రెడ్డి హాజరై కార్మికులకు ఈపిఎఫ్‌పై వివరించారు. కార్మికుల సమస్యలపైన ఆయన వారికి వివరించారు. రిటైర్డు ఉద్యోగుల సమస్యల పరిష్కారం, ఆన్‌లైన్ క్లెయిమ్‌లు, ఈపిఎఫ్ సేవలు, రిటైర్డు ఉద్యోగులకు పెన్షన్ వర్తింపు, లైవ్ సర్టిఫికేట్ వంటి అంశాలపైన ఏనుగు మోహన్ రెడ్డి కార్మికులకు అవగాహన కల్పించారు. ఈపిఎఫ్ అనేది ప్రతీ ఒక్కరికి అవసరమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఈపిఎఫ్ఓ అధికారులు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ సంగంరెడ్డి గోవింద రావును సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంపెనీ ప్లాంట్ హెడ్ మందల శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారితోపాటు కంపెనీ అకౌంట్స్ డిజిఎం త్రిపాటి, హెచ్‌ఆర్ మెనేజర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో పాల్గొన్న టిడిపి నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఆంధ్రప్రదేశ్ రాజమహేంద్ర వరంలో టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నాయకత్వంలో రామగుండం టిడిపి నాయకులు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో నాయకులు నిమ్మకాయల ఏడుకొండలు, కంది చంద్రయ్య, ముదిగంటి దామోదర్ రెడ్డి, పెగడపల్లి రాజనర్సు, బరిగల కళావతి, చిట్యాల అశ్విని, సుందిళ్ల స్వామి, సుబ్బారావు, అనిల్ కుమార్, రామగిరి రాజేశ్వరీ, కుమార్, రాకేష్ తదితరులున్నారు.

## వర్కర్స్ క్లబ్ కార్యదర్శిగా పోతుల ప్రసాద్ నామినేట్

పాలకుర్తి, ప్రభాతవార్త.



కేశోరాం సిమెంట్ కర్మాగారంకు చెందిన వర్కర్స్ రిక్రియేషన్ క్లబ్ ప్రధాన కార్యదర్శిగా యూనియన్ జాయింట్ సెక్రటరీ పోతుల ప్రసాద్‌ను నామినేట్ చేశారు. సోమవారం యూనియన్ అధ్యక్షులు బయ్యపు మనోహర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో యూనియన్ తీర్మాణం మేరకు పోతుల ప్రసాద్‌ను క్లబ్ ప్రధాన కార్యదర్శిగా నామినేట్ చేస్తూ ఏక్రగీవంగా తీర్మాణం చేశారు. గతంలో వర్కర్స్ క్లబ్‌కు ఎన్నికలు ఉండేవి. అయితే యూనియన్‌కు అనుబంధంగానే ఉన్న వర్కర్స్ క్లబ్‌కు ప్రసాద్‌ను ప్రధాన కార్యదర్శిగా నామినేట్ చేయడం జరిగింది. వర్కర్స్ క్లబ్ కార్మికులకు సంబంధించిన రిక్రియేషన్, ఆటల పోటీలతోపాటు లేడీస్ క్లబ్ ఆటలను నిర్వహిస్తుంటుంది. కాగా ప్రసాద్ వర్కర్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి నామినేట్ అయిన సందర్భంగా తన కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. యూనియన్ అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పర్శవేని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దాడి మహేష్‌లకు ఆయన తన కృతజ్ఞతలను వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో క్లబ్‌ను మరింత బలోపేతం చేసి మంచి గుర్తింపు తీసుకు వస్తానని ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## కల్యాణ లక్ష్మి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గంలోని అంతర్గాం, పాలకుర్తి మండలాలకు చెందిన 85 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను సోమవారం రాత్రి గోదావరిఖనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల గురించి ఆలోచించే ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. మంచి నాయకత్వానికి ప్రజలు ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తారని అన్నారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, జడ్పిటిసి ఆముల నారాయణ, పాలకుర్తి ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి, పెద్దపల్లి ఎంపిటిసి కొలిపాక శరణ్య మధూకర్ రెడ్డి, సర్పంచ్‌లు వెంకటేష్, ధర్మాజీ క్రిష్ణ, గుమ్ముల రవీందర్, బండారి ప్రవీణ్, తుంగపిండి సతీష్, కార్పొరేటర్ నీలం పద్మ గణేష్, నాయకులు ఇంజపురి నవీన్, తిరుపతి నాయక్, కొల్లూరి సతీష్, గుండా రవీందర్ తదితరులున్నారు.



# మెటుపల్లి వార్త

## ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన సదస్సు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవన్‌లో సోమవారం రైతులకు ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఏ.ఈ.ఓ భావన,ఫీల్డు ఆఫీసర్ రాజ్‌కుమార్ హాజరై వారు మాట్లాడుతూ...కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహాకారంతో రాష్ట్రంలో వ్యవసాయ శాఖ ఆయిల్ ఫామ్ సాగుపై ప్రత్యేక దృష్టి సారించి ,అయిల్ ఫామ్ సాగును విస్తరించే దిశగా రైతులకు సబ్సిడీ మీద మొక్కలు అందజేయటంతో పాటు 90 శాతం సబ్సిడీ తో డ్రిప్ పరికరాలు అందజేత,మొక్కలు నాటినప్పటి నుండి 4 సంవత్సారాల వరకు ప్రతి సంవత్సరం ఎకరాకు 4200 చొప్పున నిర్వాహన ఖర్చులు చెల్లించడంతో పాటు ఆయిల్ ఫామ్ తోటలో అంతర పంటలుగా పలు రకాల పంటలు వేసుకోవచ్చుని.దీనితో రైతులు అదనపు ఆదాయం పొంద వచ్చని అన్నారు. నాటీన 4 సంవత్సరాల నుండి30 సంవత్సరాల వరకు నికర ఆదాయం లబిస్తుందని తెలిపారు.ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏ.ఈ.ఓ,భానవ ,ఫీల్డ్ ఆఫీసర్ రాజ్‌కమార్ రైతులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖాళీ ప్రదేశాలలో, మురికి కాలువల్లో చెత్తను పారవేయరాదు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని 4వ వార్డులో తడి, పొడి చెత్తపై, పరిసరాల పరిశుభ్రత గురించి ఇంచార్జి సానిటరి ఇన్స్‌పెక్టర్ గుర్రం రత్నాకర్ సోమవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ఇంటి వద్దనే చెత్తను వేర్వేరు చేసి ఆయా వార్డులకు వచ్చే మున్సిపల్ ఆటోలకు అందించాలన్నారు. రోడ్లపై, డ్రైనేజిలలో చెత్తను పారవేయవద్దని, ఇంటి పక్కన గల ఖాళీ స్థలాలో కూడా చెత్తను పారవేయవద్దని ఆ చెత్త వల్ల దోమలు తయారై ప్రజలకు ఆనారోగ్యంకు గురి అవుతారాని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని పట్టణాన్ని స్వచ్ఛ పట్టణంగా మార్చుదామని ఇందుకు ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు,మజిబ్, నిజాం, వార్డు ఆఫీసర్ డి.నరేష్, సిఓలు గంగారాణి, జ్యోతి, ఆర్పి సుజాత, పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ పనులను అడ్డుకున్న IIవ డివిజన్ ప్రజలు

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామ గుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో రోడ్ల వెడల్పు విస్తరణ కార్యక్ర మంలో భాగంగా టౌన్ ప్లానింగ్ అధికారులు తమ సిబ్బం దితో 11వ డివిజన్ సింగరేణి ఏరియా ఆసుపత్రి ముందు సంజయ్ నగర్ బస్తీ లోకి వచ్చారు. 50 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేస్తుండగా స్థాని కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్ నేతృత్వంలో ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా కొర్పరేటర్ మాట్లాడుతూ స్థానిక ప్రజల ఇళ్లకు నష్టం కలగ కుండా 40 పీట్లు రోడ్డుకు విస్తరణ పనులు చేయాలని, దానికి ప్రజలందరూ సహకరిస్తారని, మేయర్‌తో మాట్లాడి పనులు నిలిపివేయించారు. ఇక్కడ ప్రజల స్థితిగతులను పేద, మధ్య తరగతి ప్రజల ఇళ్లను కూల్చకుండా 40 ఫీట్లతో విస్తరణతో రోడ్డు వెడల్పు చేసి ప్రజలకు న్యాయం చేయాలని కార్పొరేటర్, మున్సిపల్ కమీషనర్ కోరారు. కార్యక్రమంలో డివిజన్ పెద్ద మనుషులు కలువల కొమురయ్య, బొడ్డు రాజేశం, ఈగ సంపత్, భూపాల దుర్గయ్య, కలవల రాఘవులు, శనిగరపు రవి కిరణ్ తదితరులున్నారు.

## ప్రజాప్రతినిధులు, అధికారులు దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేయాలి

### -ఎంపిపి మారు సాయిరెడ్డి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా జూన్ 2 నుండి 22వరకు నిర్వహించే కార్యక్రమాలను అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని ప్రజాప్రతినిధులు, అధికారులు దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపిపి మారు సాయిరెడ్డి తెలిపారు. సోమవారం మెట్‌పల్లి మండల పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలపై ఎంపిపి మారు సాయిరెడ్డి అధ్య ర్యంలో సర ్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి



మారు సాయిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవతరణ సందర్భంగా జూన్ 2న అన్ని గ్రామాలలో జాతీయ జెండా ఆవిష్కరణ జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవ కార్యక్రమాల్లో ముఖ్యంగా గ్రామ స్థాయిలో జూన్ 3న తెలంగాణ రైతు దినోత్సవం, జూన్ 15న ఊరూరా చెరువుల పండుగ, జూన్ 19న తెలంగాణ హరితోత్సవం, జూన్ 22న అమ రుల సంస్మరణ దినోత్సవంలను గ్రామ స్థాయిలో తప్పక నిర్వ హించాలని తెలిపారు. మిగతా కార్యక్రమాలు నియోజక వర్గ స్థాయిలో, జిల్లా స్థాయిలో నిర్వ హించ బడుతాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంపిడిఒ కె.భీమేష్, మండల వైద్యాధికారి అంజిత్‌రెడ్డి, ఎంపిఒ ఎ.మహేశ్వర్, మండల స్థాయి అధి కారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పంచా యితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాతా దేవాలయం 44వ వార్షికోత్సవం

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని శ్రీ వాసవి మాత దేవాలయంలో సోమవారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీవాసవి మాతా 44వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు భాస్కర శర్మ, బాలకృష్ణ శర్మలు పుణ్యాహవచనం, బ్రహ్మాది మండల స్థాపన, అభిషేకం, కుంకుమార్చన, చండీహోమం, పుర్ణాహుతి, మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు వేదమంత్రోచ్చరణల మధ్య నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కోట సుమన్, కోట కిరణ్, బాశెట్టి హరీష్, మంచాల శ్రీమాన్, ముక్క మృత్యుంజయ్, బండారి మారుతి, చిలమంతుల శివ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి వారి చల్లని చూపులు రామగుండం ప్రజలపై ఉండాలి

### - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రామగుండం ప్రజలపై అయ్యప్ప స్వామివారి చల్లని చూపులుండాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వేడుకున్నారు. సోమవారం యైటింక్లయిన్‌కాలనీ అయ్యప్ప స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ ప్రదాత ఎమ్మెల్యే మాట్లాడుతూ రామగుండం నియోజక వర్గంలోని ప్రజలందరూ స్వామివారి ఆశీస్సులతో సుబిక్షంగా వర్ధిల్లాలని, వారికి ఎలాంటి కష్టాలు రాకుండా స్వామి వారు చూసుకోవాలని అన్నారు. శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి వారి విగ్రహ ప్రతిష్టనలో భాగంగా కేరళ తంత్రీ సజీవ నంబూద్రి గురుస్వామి స్వామివారికి మహాకుంబాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంతా అయ్యప్ప నామస్మరణతో మారుమోగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప ఆలయంలో గత వారం రోజులుగా పలు ప్రత్యేక హోమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పెద్దపల్లి జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, అయ్యప్ప కమిటీ అధ్యక్షుడు కాల్వ చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ బదావత్ శంకర్ నాయక్, కండెం సురేష్, విజయేందర్ రెడ్డి, కొత్త సత్యనారాయణ రెడ్డి, పాశం శ్రీనివాస్ యాదవ్, కొంద్ర స్టాలిన్ గౌడ్, పోగుల వీరారెడ్డి, దేవనపల్లి చక్రపాణి, బైరి నాగరాజు, ఈశ్వర్ రెడ్డి, శేఖర్, నరేందర్, కొమురయ్య, విష్ణు భక్తులున్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన విశ్వకర్మ సంఘం నాయకులు

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును రాష్ట్ర విశ్వబ్రహ్మణ విశ్వకర్మ సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. జూన్ 10న జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న విశ్వబ్రహ్మణ ఆతీ ్మయ సమ్మెళనానికి జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకరణోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యేను ముఖ్య అతిథిఆ ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా నాయకులు వడ్ల హనుమండ్లు, కనపర్తి సత్యనారాయణ, లక్కాకుల సద్గురు, కోటగిరి దశరథం, విజయ్, గాలిపెల్లి నాగరాజు, శ్రీరామోజి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ఘాతానికి గురైన వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన బొమ్మిడి శ్రీనివాస్ ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురై గాయపడగా సోమవారం బాదితుడిని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ మెరుగైన వైద్యం తీసుకోవాలని అందుకోసం అయ్యే ఖర్చును సిఎం సహాయ నిధి ద్వారా మంజూరు చేయిస్తానని బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. బాదితుడి ఆరోగ్యం మెరుగయ్యే వరకు అండగా నిలుస్తానని తెలిపారు. ఆయన వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

## బాధిత కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒడ్డేపల్లి సుగు ణమ్మ సోమవారం అనా రోగ్యంతో మృతి చెందగా సమాచారం అందుకున్న గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య మృతురాలి ఇంటికి చేరుకుని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలను తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా అంత్యక్రియలు నిమిత్తం ఆమె భర్త పోచమ్మ కు రెండు వేలు ఆర్థిక సహాయం అందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచాడు. ఆయన వెంట వార్డు సభ్యులు రవీందర్ రెడ్డి, చింతల రాజయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాజయ్య, వికలాంగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌తో తదితరులు పాల్గొన్నారు.

# తరుగు పేరుతో రైతులను దోచుకున్న మిల్లర్లను వదిలి పెట్టం

- జిల్లాలో రూ.23కోట్ల మేర దోపిడీ
- 50 రోజులుగా వరి కొనుగోలు చేయని ప్రభుత్వం
- నేటి కిసాన్ మహాధర్నాకు తరలి రావాలి
- బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్రంలో పండిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో తెలంగాణ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణా రెడ్డి విమర్శించారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 50 రోజులుగా కొనుగోలు సెంటర్లలో ధాన్యం నిల్వలు ఉన్నప్పటికీ ప్రభుత్వం కొనుగోలు చేయకుండా, రైతులను ఇబ్బందులకు గురి చేయడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థతను భరించలేక రూ.16వందలకే క్వింటాల్ చొప్పున దళారులకు రైతులు అమ్ముకునే దౌర్భాగ్య స్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలను కనీసం అధికారులకు చెప్పడానికి ప్రయత్నించినా ఫలితం లేదని, ఫోన్ ఎత్తి మాట్లాడటం మానేశారని ఆగ్రహించారు. తాలు పేరుతో బస్తాకు నాలుగు కిలోల మేర ధాన్యం కోత విధించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. కోతల పేరుతో ఇప్పటి వరకు జిల్లాలో రూ.23కోట్ల మేర మిల్లర్లు దోచుకున్నారని తెలిపారు. తాలు పేరుతో దోచుకున్న మిల్లర్లను వదిలి పెట్టబోమని హెచ్చరించారు. మరోవైపు ధాన్యం తరలించే లారీలను కూడా సమకూర్చలేక ముఖ్యమంత్రి కెసిఆర్ చేతులెత్తేశాడని ఎద్దేవ చేశారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం కింద ఇస్తానని ప్రకటించిన రూ.280 కోట్ల నిధులను వెంటనే విడుదల చేసి రైతులకు అందించాలని డిమాండ్ చేశారు.

## రైతులకు ఎఫ్‌సిఐ శుభవార్త...

ఈ సీజన్‌లో 6లక్షల 80వేల మెట్రిక్ టన్నుల బాయిల్డ్ రైస్ కొనుగోలు చేస్తామని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ప్రకటించినట్లు గుజ్జుల తెలిపారు. ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిర్ణయం మేరకు రైతులకు వరమేనన్న ఆయన, సీజన్‌కు ముందే నిర్ణయం తీసుకున్న కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో రైతులకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా మంగళవారం పెద్దపల్లి కలెక్టరేట్ ముందు చేపట్టనున్న కిసాన్ మహాధర్నా ఆందోళనకు రైతులు, ప్రజలు, యువత, అభిమానులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ జిల్లా అధ్యక్షుడు మీసా అర్జున్ రావు, రాష్ట్ర నాయకులు కౌశిక హరి, సీనియర్ నాయకులు ఠాకూర్ రాంసింగ్, పిన్నింటి రాజు, పర్స సమ మ్రయ్య, పెంద్యాల రమేష్, ఆది కేశవ రావు, పుట్ట రవి, పెంద్యాల కుమార్, ఎండి.ఫహీం, సంపత్ రెడ్డి, గోగూరి రవీందర్ రెడ్డి, రామన్న తదితరులున్నారు.

# పెరుక కృష్ణ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం కేశనపల్లి గ్రామంలోని ఐకెపి వరి కొనుగోలు కేంద్రంలో బుక్ కీపర్‌గా పని చేస్తున్న పెరుక కృష్ణ వారం క్రితం వడదెబ్బతో చనిపోయాడని, ఆయన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు డిమాండ్ చేశారు. సోమవారం పెరుక కృష్ణ కుటుంబాన్ని నాయకులు పరామర్శించారు. ముందుగా మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ దెబ్బ వల్ల ఐకెపి సెంటర్లలో పని చేస్తున్న పెరుక కృష్ణ మరించడం బాధాకరమని, కుటుంబానికి ఉన్న పెద్ద దిక్కు కొల్పోవడంతో భార్య పిల్లలు దిక్కుతోచని స్థితి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారులు, ప్రజా ప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు వారి కుటుంబ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని వారి కుటుంబానికి 25లక్షల ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, పిల్లలకు మెరుగైన విద్య అందించాలని, దళిత బంధు ఇప్పించి వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి.కొమురయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, కెవిపిఎస్ మాజీ జిల్లా నాయకులు మంథని లింగయ్య తదితరులున్నారు.

## విద్యుదాఘాతానికి గురై రెండు ఎద్దులు మృతి

ముత్తారం, ప్రభాతవార్త.





ఒకే విద్యుత్ ప్రమాదంలో రెండు ఎద్దులు మృతి చెందిన సంఘటన ముత్తారం మండలంలోని జిల్లల్లపల్లి గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. మండలంలోని ఖమ్మంపల్లి పంచాయతీ పరిధి జిల్లల్లపల్లి గ్రామానికి చెందిన జన్నె నారాయణ, జన్నె కిష్టయ్యలకు చెందిన ఎద్దులు మేత కోసం గోపాల్‌పూర్ సబ్ స్టేషన్ పరిధి బిట్టుపల్లి ఫీడర్ వద్ద గల పొలాల్లోకి వెళ్లగా, మేత మేసుకుంటూ వెళ్లిన ఎద్దులు గట్టున ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లకు వైర్ల తగిలాయి. దీంతో ఒక్కసారిగా కరెంట్ షాక్‌కు గురైన ఆ రెండు ఎద్దులు అక్కడిక్కడే మృతి చెందాయి. ఒక్కొ ఎద్దు విలువ సుమారు 90వేల రూపాయలుంటుందని ఆ రైతులు లబోదిబోమంటూ తెలిపారు. ప్రభుత్వపరంగా సహాయం అందించాలని వారు కోరారు.

## కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

ఖానాపూర్, ప్రభాతవార్త :

ఖానాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం రోజున ఖానాపూర్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఇందులో ఎమ్మెల్యే ఆజ్మీర రేఖాశ్యాంనాయక్ పాల్గొని వచ్చే నెల 4వ తేదిన నిర్మల్ జిల్లా కేంద్రంలో సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని నాయకులకు సూచించారు.

## ఈ నెల 31న పౌరహక్కుల దినోత్సవం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం మైదంబండ గ్రామంలో ఈ నెల 31న పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహశీల్దార్ కె.వరంధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా అంటరానితనం నిర్మూలన, ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నివారణ కోసం ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, అంబేద్కర్, దళిత సంఘాల నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఓటరు నమోదుపై బిఎల్‌వోలతో తహసీల్దార్ సమావేశం

ప్రభాతవార్త, ఇల్లందకుంట:



రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ టి.మాధవి బిఎల్‌వోలతో, సూపర్‌వైజర్‌లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఈనెల 25 నుండి జూన్ 23 వరకు బిఎల్‌వోలు 'హౌజ్ టు హౌజ్' సర్వే నిర్వహించి ఓటరు నమోదు, సవరణలను చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ వరలక్ష్మి, బిఎల్‌వోలు, సూపర్‌వైజర్‌లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.




## సీనియర్ కాంగ్రెస్ నాయకున్ని పరామర్శించిన ఎమ్మెల్యే

మంథని - ప్రభాతవార్త



మంథని మండల సీనియర్‌కాంగ్రెస్ నాయకుడు మాజీ సర్పంచ్ పెంద్రు సురేశ్‌రెడ్డి ఇటీవల అస్వస్థతకు గురికాగా చికిత్సపొంది ఇంట్లో విశ్రాంతి తీసుకుంటుండగా సోమవారం ఏఐసిసి కార్యదర్శి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరామార్శించారు. ఈ సందర్భంగా సురేశ్‌రెడ్డి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని తిరిగి పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆయన కోరారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే, కాంగ్రెస్ నాయకులు భండారి ప్రసాద్, అయిలు ప్రసాద్, పోలు శివ, వేల్పుల పోచం, పెంద్రు రమేశ్‌రెడ్డితో పాటు సురేశ్‌రెడ్డి సతీమణి కౌన్సిలర్ పెంద్రు రమసురేశ్‌రెడ్డి ఉన్నారు.

## బిట్టుపల్లిలో విద్యుత్‌షాక్‌తో ఆవు, ఎద్దు మృతి

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో సోమవారం తెల్లవారుజామున విదు ్యత్ షాక్‌తో ఎద్దు, ఆవు మృతిచెందాయి. గ్రామానికి చెందిన జన్నె కిష్టయ్య, జెన్న నారాయణకుచెందిన ఎద్దు, ఆవు సోమవారం మేతకు వెళ్లి గ్రామశివారులోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మకు తగలటంతో అక్కడికక్కడే మృతిచెందాయి. వీటి విలువ దాదాపు రూ.1.60లక్షల వరకు ఉంటాయని భాదితులు తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం ఇప్పించి ఆదుకోవాలని వారు కోరారు

## ఆలయ నిర్మాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ భూమి పూజ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో శ్రీ రామాలయ, ఆంజనేయ స్వామి, అయ్యప్ప దేవాలయ నిర్మాణ భూమి పూజా కార్యక్రమం సోమవారం జరిగింది. మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ ముఖ్య అతిథిగా పాల్గొని ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి, ఉప సర్పంచ్ మద్దెల దివాకర్, తిత్తుల శ్రీను, నాంసాని సమ్మయ్య, గట్టు రమేష్, చక్రపాణి, నిమ్మతి రమేష్, సట్ల సది తదితరులున్నారు.

# పండుగ వాతావరణంలో వైభవోపేతంగా దశాబ్ది వేడుకల నిర్వహణ

**- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష**

**- రాష్ట్ర దశాబ్ది వేడుకల నిర్వహణపై సిఎస్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లాలో పండుగ వాతావరణంలో వైభవోపేతంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలిపారు.సోమవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్‌లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్,ఎస్పీ భాస్కర్,అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్ జిల్లా అధికారులు ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ జూన్ 2 నుంచి జూన్ 22 వరకు రాష్ట్ర దశాబ్ది వేడుకలలో మన ప్రగతి చాటే విధంగా ఘనంగా నిర్వహించాలని అన్నారు.రైతు దినోత్సవం,ఊరూరా చెరువుల పండుగ నిర్వహణ పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు.రైతు దినోత్సవం నాడు జిల్లాలో ఉన్న రైతు వేదికలో వేడుకలు జరపాలని,ప్రతి గ్రామం నుంచి రైతులను డప్పులతో ఘనంగా పండుగ వాతావరణంలో రైతు వేదికలకు తీసుకొని రావాలని,అక్కడ ప్రభుత్వం ప్రతి రైతుకు కల్పించిన సౌకర్యాలు,అందించిన సహాయంపై తెలియజేయాలని,భోజన ఏర్పాట్లు ఉండాలని అన్నారు.జూన్ 8న ఊరురా చెరువుల పండుగ సందర్భంగా గ్రామాల్లో ఉన్న పెద్ద చెరువు వద్ద బతుకమ్మ,భోనాలతో సాంస్కృతిక కార్యక్రమాలు,కట్ట మైసమ్మ పూజ,భోజనాలు పకడ్బందీగా చేయాలని తెలిపారు.రైతు దినోత్సవం,ఊరూరా చెరువుల పండుగ నిర్వహణకు జిల్లాలో అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసుకోవాలని,క్షేత్రస్థాయిలో ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని,ఎక్కడా ఎలాంటి పొరపాటు కావద్దని సిఎస్ అన్నారు.విద్యుత్ రంగంలో గత పరిస్థితి,నేడు సాధించిన ప్రగతి తెలియజేస్తూ నాడు-నేడు ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని,పోలీస్ ఆధ్వర్యంలో సురక్షా దివాస్,తెలంగాణ రన్ నిర్వహించాలని అన్నారు.పారిశ్రామిక ప్రగతి,సాగునీటి రంగంలో సాధించిన విజయాలు తెలియజేయాలని అన్నారు.జూన్ 9న సంక్షేమ సంబరాలు సందర్భంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రెండవ విడత గొర్రెల పంపిణీ,అవకాశం ఉన్న చోట ఇంటి పట్టాల పంపిణీ,బిసి కులవృత్తుల ఆర్థిక సహాయం ప్రారంభించాలని అన్నారు.బిసి కుల వృత్తుల ఆర్థిక సహాయంపై అందిస్తామని,దాని ప్రకారం లబ్దిదారులను ఎంపిక చేసి జూన్ 9న ప్రారంభించాలని అన్నారు.ప్రత్యేక రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన నూతన జిల్లాలు, మండలాలు, గ్రామాల వివరాలు తెలియజేయాలని,మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ పరిధిలో సాధించిన ప్రగతి,క్రొత్త ఆసుపత్రుల ఏర్పాటు,అందిస్తున్న అదనపు సేవలను వివరించాలని,వైద్య,ఆరోగ్య శాఖ దినోత్సవం నాడు కెసిఆర్ న్యూట్రిషన్ కిట్ ప్రారంభించాలని అన్నారు.పల్లె ప్రగతి,పట్టణ ప్రగతి సాధించిన విజయాలు ఘనంగా చాటాలని సిఎస్ అన్నారు. పల్లె,పట్టణ ప్రగతి కార్యక్రమాల సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం చేయాలని,సఫాయిన్న సలాం అన్న ప్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు.మిషన్ భగీరథ క్రింద ఇంటింటికి త్రాగునీటి సరఫరా, గిరిజనోత్సవం,పెరిగిన పచ్చదనం,విద్యాశాఖలో సాధించిన ప్రగతి పక్కాగా తెలియజేయాలని,ఆధ్యాత్మిక రంగంలో సాధించిన ప్రగతి, అమరుల సంస్కరణ కార్యక్రమాలు పకడ్బందీగా జరగాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులతో సమావేశమయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల మేరకు వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లు జిల్లా ఎస్పీ భాస్కర్,అదనపు కలెక్టర్లు బిఎస్ లత,మంద మకరంద్,వివిధ శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

**- సర్పంచ్ ఎండి.మంజూం**



**రామగిరి-ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా రామగిరి మండలం లొంకకే సారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో 30-05-23 మంగళవారం నుండి 02-06-23 శుక్రవారం వరకు 18సంవత్సరాలు పైబడిన వారందరికి కంటిపరీక్షలు నిర్వహించి అవసరమున్నవారికి ఉచితంగా కళ్ళద్దాలు పంపిణీ చేయబడునని సర్పంచ్ ఎండి.మంజూర్,పంచాయతీ కార్యదర్శి అమల తెలిపారు.కావున గ్రామ ప్రజలందరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కంటిపరీక్షలకు వచ్చేముందు తమయొక్క ఆధార్‌కార్డు,ఫోన్ నంబర్ తీసుకురావాలని తెలిపారు.

# ఉచిత అంబలి, చలివేంద్రంతో ప్రజల దాహార్తి తీర్చడం అభినందనీయం

**- అంబలి పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు**



**రామగిరి(కమాన్‌పూర్)-ప్రభాతవార్త:** ప్రతీ ఏడాది వేసవి కాలంలో ఉచిత అంబలి కేంద్రం,చలివేంద్రం ఏర్పాటు చేసి ప్రజల దాహార్తి తీర్చడం అభినంధనీయమని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు అన్నారు. కమాన్‌పూర్ మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ యువసేన ఆద్వర్యంలో బ్యాంకు మరియు హాస్పిటల్ కి వచ్చే ప్రజల దాహార్తి తీర్చడానికి ఏర్పాటు చేసిన ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు సందర్శించి అంబలి పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఇలాంటి సేవాకార్యక్రమాలు చేయడం అభినందనీయం అన్నారు.

# కమాన్‌పూర్ లో పలు భాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమెల్యే శ్రీధర్ బాబు



**రామగిరి(కమాన్‌పూర్)-ప్రభాతవార్త:** కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామంలోని సీనియర్ కాంగ్రేస్ నాయకుడు మజీద్‌ఖాన్ ఇటీవలె మృతిచెందిన విషయం తెలుసుకోని.అదేవిధంగా మండల కేంద్రంలోని ఈదునూరి లింగయ్య కూతురు మృతిచెందగా,బాపూజి నగర్ ఎక్స్‌రోడ్ లో పిడుగు కనకయ్య కొడుకు ఇటీవలె స్వర్గస్తులయ్యిన సోమవారం రోజు వారి కుటుంభాలను పరామర్శించి, ప్రగాడ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబు.అనంతరం వారి చిత్రపటాలకు పూలమాల వేసి నావాళులర్పించారు.వారి వెంట కమాన్‌పూర్ కాంగ్రేస్ పార్టి మండల అద్యక్షుడు వైనాల రాజు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిడికె I, 3వ ఇంక్లయిన్‌ను సందర్శించిన డైరెక్టర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె 1, 3వ ఇంక్లయిన్‌ను సంస్థ డైరెక్టర్ ఎన్‌వికె శ్రీనివాస్, ఏరియా జిఎం చింతల శ్రీనివాస్ సోమవారం సందర్శించారు. గనిలో రక్షణతో కూడిన నిర్దేశిత ఉత్పత్తి, ఉత్పాదకత, మ్యాన్ పవర్, యంత్రాల వినియోగం తదితర అంశాల గురించి సమీక్షించి తగుల సూచనలు చేశారు. గనికి నిర్దేశించిన ఉత్పత్తిని రక్షణతో సాధించాలని సూచించారు. కార్యక్రమంలో ఏజంట్ బానోతు సైదులు, పి.ప్రభాకర్, సర్వే అధికారి శ్రీనివాస్, అఫిషియేటెడ్ మెనేజర్, సంక్షేమాధికారి హనుమంత రావు పాల్గొన్నారు.



# సింగరేణి సేవా అధ్యక్షురాలిని ఘనంగా సన్మానించిన సేవా సభ్యులు

**రామగిరి-ప్రభాతవార్త:** సింగరేణి సేవాసమితి ద్వారా వివిధ రకాల వృత్తి శిక్షణలను నేర్చుకోవాలని,ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని,ఇలాంటి మంచి అవకాశాలు మరెక్కడా లభించవని ఆర్‌జి3 ఏరియా సేవా అద్యక్షురాలు టి.శ్రీదేవి వెంకటేశ్వర రావు అన్నారు.ఈ ఏరియాలో అతి తక్కువకాలం ఉన్నప్పటికి మీ అందరితో కలిసి గడిపిన ఎన్నో మంచి సంఘటనలు మా జీవితకాలం గుర్తుంటాయని తెలిపారు.13 బ్యాచ్ ల ద్వారా 390 మందికి వృత్తి శిక్షణ కల్పించడం కంపెనీ నాకు కల్పించిన మంచి అవకాశం అన్నారు.మీరందరూ ఆర్థికంగా నిలదొక్కుకోని మీ కుటుంభాలకు అండగా ఉండాలని ఆకాంక్షిస్తున్నానని ఆమె అన్నారు.సోమవారం రాణిరుద్రమదేవి క్రీడాప్రాంగణంలోని సీఈఆర్ క్లబ్ నందు జరిగిన కార్యక్రమంలో సారీ రోలింగ్ ను సింగరేణి సేవా అద్యక్షురాలు టి.శ్రీదేవి వెంకటేశ్వర రావు,ఏపీఏ జీఎం సతీమణి విజయలక్ష్మి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు.అలాగె టైలరింగ్,మగ్గం మొదలగు కోర్సులలో శిక్షణ పొంది,ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్లను అందజెశారు.ఈ సంధర్భంగా ఈనెల 31వ తేదిన జిఎం టి.వి.రావు పదవి విరమణ పొందుతున్న సంధర్భంగా ఆర్‌జి3 ఏరియా సేవా అద్యక్షురాలు టి.శ్రీదేవి వెంకటేశ్వర రావును సేవా సభ్యులు ఘనంగా సన్మానించారు.



# తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**- సింగరేణి ఆర్జీ I, 2 జిఎంలు చింతల శ్రీనివాస్, ఎ.మనోహర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకలను ఘనంగా నిర్వహించాలని సింగరేణి ఆర్జీ 1, 2 జిఎంలు చింతల శ్రీనివాస్, ఎ.మనోహర్ అన్నారు. సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయంలో ఆర్జీ 1, 2 ఏరియా అధికారులతో వారు సోమవారం సమీక్ష నిర్వహించారు. సింగరేణిలోని అన్ని ఏరియాలలో జూన్ 2 నుంచి తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను ఎంతో కన్నుల పండుగగా తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టి పడేలా ఈ ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆర్జీ 1 ఏరియాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను జూన్ 5న ఆర్జీ 1, 2 రెండు ఏరియాలు కలిసి ఈ ఉత్సవాలను జవహార్ లాల్ నెహ్రు స్టేడియంలో ఎంతో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ వేడుకలను విజయవంతం చేయడంలో ఏరియాల అధికారులు ప్రతీ ఒక్కరూ తమవంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్జీ 1, 2 ఏరియాల అధికారులు రాంమోహన్, సలీం, రామ్మూర్తి, రాజేంద్ర ప్రసాద్, రామక్రిష్ణ, ధనుంజయ్, సిహెచ్.లక్ష్మినారాయణ, చిలుక శ్రీనివాస్, కిరణ్ రాజ్‌కుమార్, నవీన్, మదన్ మోహన్, ప్రభాకర్, వెంకట రమణ, అభిలాష్, బాలసుబ్రహ్మణ్యం, వీరారెడ్డి, బంగారు సారంగపాణి, శ్రావణ్ తదితరులున్నారు.

# ముత్యంపేట్‌లో... పగిలిన మిషన్ భగీరథ పైప్

**- 6నెలలు గడుస్తున్న పట్టించుకుని అధికార యంత్రాంగం**

**- లీకేజితో ప్రమాదకరంగా మారిన రహదారి**



**మల్లాపూర్ - ప్రభాతవార్త :** మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట ప్రధాన రహదారిపై మిషన్ భగీరథ పైపు పగిలి వాటర్ లీకై ప్రధాన రహదారి పక్కన నీటితో నిండి ప్రమాదకరంగా మారింది. పైప్ పగిలి సుమారు 6నెలలు గడుస్తున్న మిషన్ భగీరథ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో ప్రయాణీకులు, ద్విచక్రవాహనదారులు అలాగే బస్సులు తిరిగే రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఉండడంతో ప్రజలు, ప్రయాణీకులు భయంతో జంకుతున్నారు. రాత్రివేళలలో అయితే మరింత జాగ్రత్తగా వాహనదారులు వెళ్ళాలి లేని పక్షంలో వాహనం అదుపు తప్పితే ప్రాణానికే ప్రమాదంగా సంఘటన స్థలం ఉంది. కాగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న అధికార పార్టీ ప్రజాప్రతినిధులు,. అధికారులు మాత్రం ఇట్టి మరమ్మత్తుల పనులపై దృష్టి సారించకపోవడం విచారకరమని గ్రామస్థులు తెలిపారు. ఇటు మంచినీళ్ళ వృధాతో పాటు ప్రజల ప్రాణానికి ప్రమాదంగా ఉన్న అధికారులు స్పందించకపోవడం వారి నిర్లక్ష్యనికి నిదర్శనం. ఇట్టి మిషన్ భగీరథ పైప్ లీకేజి ఘటనపై సంబంధితాధికారులు స్పందించి వెంటనే పూడికతీత పనులు ప్రారంభించి మిషన్ భగీరథ పైప్ లీకేజికి మరమ్మత్తులు నిర్వహించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని ముత్యంపేట గ్రామ ప్రజలు వాపోతున్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**- ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు**




**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఆవతరణ సందర్భంగా జూన్ 2 నుండి జూన్ 22వరకు రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాలను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలపై ఆధికారులు, ప్రజాప్రతినిధులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దశాబ్ది కార్యక్రమాల్లో భాగంగా జూన్ 2న జాతీయ పతాకావిష్కరణ, జూన్ 3న తెలంగాణ రైతు దినోత్సవం, జూన్ 4న సురక్షా దినోత్సవం, జూన్ 5న తెలంగాణ విద్యుత్ విజయోత్సవం, జూన్ 6న తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం, జూన్ 7నసాగునీటి దినోత్సవం, జూన్ 8న ఊరూరా చెరువుల పండుగ, జూన్ 9న తెలంగాణ సంక్షేమ సంబురాలు, జూన్ 10న తెలంగాణ సుపరిపాలన దినోత్సవం, జూన్ 11నతెలంగాణ సాహిత్య దినోత్సవం, జూన్ 12న తెలంగాణ రన్, జూన్ 13న తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవం, జూన్ 14న తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవం, జూన్ 15న తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం, జూన్ 16న తెలంగాణ పట్టణ ప్రగతి దినోత్సవం, జూన్ 17నతెలంగాణ గిరిజనోత్సవం, జూన్ 18నతెలంగాణ మంచి నీళ్ళ పండుగ, జూన్ 19న తెలంగాణ హరితోత్సవం, జూన్ 20న తెలంగాణ విద్యాదినోత్సవం, జూన్ 21నతెలంగాణ ఆధ్యాత్మిక దినోత్సవం, జూన్ 22న అమరుల సంస్మరణలు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో , గ్రామాల్లో ఆధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఇందుకు తగు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కన్నుల పండుగగా నిర్వహించుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్‌కుమార్, డిఎస్పి రవీంధర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేవాదాయ శాఖ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవ్

**- మన్నెంపల్లిలో దేవాదాయశాఖ అధికారులు హెచ్చరిక బోర్డుల ఏర్పాటు**



**తిమ్మాపూర్,ప్రభాత వార్త :** దేవాలయ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని దేవాదాయ శాఖ అధికారులు శ్రీనివాస్ హెచ్చరించారు. మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామీ ఆలయ భూములు ఆక్రమణకు గురవుతున్నాయని గ్రామ సర్పంచ్ మేడి అంజయ్య ఫిర్యాదు మేరకు సోమవారం దేవాదాయ శాఖ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ సర్వే నెంబర్ 487లో 4ఎకరాల 1గుంట, సర్వే నెంబర్5లో 25 గుంటలు, 213 సర్వే నెంబర్ 1ఎకరం 16 గుంటలు, 214 సర్వే నెంబర్‌లో 12గుంటలు, 215 సర్వే నెంబర్ 11 గుంటలు మొత్తం 6ఎకరాల 25 గుంటల భూమి ఉందని చెప్పారు. ఇట్టి సర్వే నెంబర్లలో హెచ్చరిక బోర్డులు పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...దేవాదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకే హెచ్చరిక బోర్డులు పెట్టినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడి అంజయ్య, ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, ఎంపీటీసీ పుప్పాల కనుకయ్య, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీనివాస్ రెడ్డి, తుంగ శ్రీనివాస్, అక్కెనపెల్లి కొంరయ్య, పారునంది స్వామీ, గుర్రం జగదీష్, గొల్ల గణేష్, తాళ్ళపెల్లి కొంరయ్య, కామెర రవి, రావుల శ్రీనివాస్ గౌడ్, జేజేల సంపత్, రెవెన్యూ ,గ్రామ పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీస్ విధులకు ఆటకం విధించిన వారిపై చర్యలు తప్పవు

**- జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్**

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** పోలీస్ విధులకు ఆటకం విధించన వారిపై చర్యలు తప్పవని చర్యలు తప్పవని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం పోలీస్ పట్ల దురుసుగా ప్రవర్తించిన ఎంతివారిపైన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పిఅఖిల్ మహాజన్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ శాంతి భద్రతలను కాపాడడానికి పోలీస్ శాఖ సమవర్ధంతంగా విధులు నిర్వహిస్తుందని, పోలీస్ వారి విధులకు అడ్డు వస్తే ఉపెంక్షించేది లేదు అని అన్నారు. జిల్లా లో 20 కేసులలో 54మంది అరెస్టు చేయడం జరిగిందన్నారు. పోలీస్ వారికి సహకరించి శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. పోలీస్ శాఖలో ఎల్లవేళాల ఆప్రమత్తంగా ఉండి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నా అధికారులకు విధులు నిర్వహిస్తున్న సమయంలో వాహనాల తనిఖీల సమయంలో, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న సమయంలో విధులకు అటకం కలిగించిన చట్టాన్ని చేతిలోకి తీసుకొని పోలీస్ అధికారులు సిబ్బందిపై దురుసుగా ప్రవర్తించిన జీవన విధానానికి ఆటకం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పి హెచ్చరించారు. ఎంతటి వారు అయిన వారిపై చర్యలు తప్పవని అన్నారు.



## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

**- అర్‌డివో శ్రీనివాస్ రావు**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** సిరిసిల్ల పట్టణంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోవాలని సిరిసిల్ల అర్‌డివో శ్రీనివాస్ రావు అన్నారు. సోమవారం తహశీల్దార్ కార్యలయంలో ఓటరు నమెదు ప్రకియా కార్యక్రమంపై శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా అర్‌డివో మాట్లాడుతూ ఈ నెల 25 నుండి వచ్చె నెల 23 వరకు ఇంటింటికి తిరిగి సర్వే చేసి దరఖాస్తు తీసుకోని ఓటరు ప్రక్రియ నమోదు చేయాలని, ఓటు హక్కు కలిగిన సభ్యులు అందరు ఒకే పోలీంగ్ కేంద్రంలో ఉండే విధంగా దరఖాస్తు ఫారం 6 తీసుకోవాలని బూత్ స్ధాయి అధికారులకు సిబ్బందికి సూచించారు. ఈ సమావేశంలో తహశీల్ధార్ విజయ్ కుమార్, ఎలక్షన్ నాయబ్ మనోజ్ ఎలక్షన్ సినియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అల్ ఇండడియా కరాటే పోటీల్లో సత్తా చాటిన మెట్‌పల్లి విద్యార్థులు




**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** ఈనెల 26,27,28 మూడు రోజులు గోవాలో జరిగిన ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో వివిధ రాష్ట్రాల నుండి 2వేల మంది కరాటే విదా ్యర్థులు పాల్గొనగా ఇందులో జగిత్యాల జిల్లా మెట్‌పల్లి నుండి ఇద్దరు విద్యార్థులు పాల్గొన్నారాని కరాటే మాస్టర్ అవినాష్ తెలిపారు. కాగా పలు విభాగాల్లో గెలుపొందిన వారిలో కటాస్ కుమితే విభాగంలో అండర్ 13 ఇయర్స్ విభాగంలో కౌశిక్ కాంస్య పతకం గెలుపొందగా అండర్ 16 ఇయర్స్ విభాగంలో నిహాల్ కార్తీక్ కాంస్య పథకం గెలుపొందారాని జగిత్యాల జిల్లా డిస్ట్రిక్ట్ ఛీఫ్ ఇన్‌స్ట్రక్టర్ పసునూరి అవినాష్ తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు జవాన్ కరాటే షోటో ఫెడరేషన్ సంస్థ తెలంగాణ వ ్యవస్థాపకులు సెన్సా యి ఎంస్.పాషా చేతుల మీదుగా మెడల్స్, ప్రశంస పత్రాలు అందజేశారు. గెలుపొందిన విద్యార్థులను గ్రామస్తులు, పలువురు అభినందించారు.

## తిమ్మాపూర్ మండల సర్వసభ్య సమావేశం

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం సర్వ సభ్య సమావేశం సోమవారం యంపీడిఓ కార్యలయంలో మండలఅద్యక్షురాలు కేతిరెడ్డి వనితా దేవేందర్ రెడ్డి ఆద్వర్యంలో జరిగింది. ఈ సందర్బంగా తిమ్మాపూర్ మండలంలోని అయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలకు కేటాయించిన నిధులు, అమలు పరిచిన తీరు, అభివృద్ధి పనుల పూర్తి వివరాలు వివరించారు. ఈ సందర్బంగా స్ధానిక ప్రజాప్రతినిధులు గ్రామాల్లోని సమస్యలు, సంక్షేమ పథకాలు, త్రాగు, సాగునీరు వంటి పలు సమస్యలపై అడిగిన ప్రశ్నలకు సంబందిత అధికారులు సమాదానాలు, సమస్యలను పరిష్కరించే విధంగా హామీలతో పాటు తగు సూచనలు ,సలహాలు అందజేశారు. ఈ సమావేశంలో కే.కనకయ్య, యంపీడీఓ రవిందర్ రెడ్డి, వైస్ యంపీపీ ఎల్ .వీరారెడ్డిలతో పాటు సర్పంచ్‌లు, యంపీటీసీలు, ఆయా శాఖల సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**నర్సంపేట, మే 29, ప్రభాతవార్త**

రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బోంపెల్లి దేవేందర్‌రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతి, మున్సిపాలిటి ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. సోమవారం నర్సంపేట మార్కెట్ ఐకేపి కేంద్రాన్ని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నెల రోజుల నుండి వరి ధాన్యం ఐకేపీ కేంద్రాలకు వస్తున్నప్పటికి, ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనడం లేదని అన్నారు. వాతావరణ పరిస్థితులు మారుతూ ఉండటంతో వర్షం పడితే తమ పరిస్థితి ఏంటని రైతులు బాదపడుతున్నారని అన్నారు. వరి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులు ఆరుగాలం శ్రమించి పండించి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ధాన్యం కొనుగోలు వేగవంతం చేయకుంటే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతామని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ముల్కల వినోద సాంబయ్య, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, నర్సంపేట పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, నర్సంపేట బ్లాక్ అధ్యక్షురాలు ఆడెపు రమ, మహిళా నాయకురాలు రజిత, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మెరుగు సాంబయ్య, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల ప్రతాప్‌రెడ్డి, మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్, నర్సంపేట కిసాన్ సెల్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, దుగ్గొండి కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు రామారావు తదితరులు పాల్గొన్నారు.




# ప్రజా పోరాటాలను విస్తృతపరిచేందుకే రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు




**నర్సంపేట, మే 29, ప్రభాతవార్త**

రాష్ట్రంలో వర్గ సామాజిక జమిలి పోరాటాలను విస్తృత పరిచేందుకే ఎంసిపిఐ(యు) రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు జూన్ 4, 5, 6 వ తేదిల్లో నర్సంపేటలో నిర్వహిస్తున్నట్లు ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. జూన్ 4న నర్సంపేట పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించి పాతరామ్‌రాజ్ టాకీస్ గ్రౌండ్‌లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు దానికి ముఖ్య అతిథులుగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ కేరళ ప్యానల్ స్పీకర్, ఎమ్మెల్యే కేకే రేమ, ఏపి తెలంగాణ పార్టీ రాష్ట్ర కార్యదర్శులు కాటం నాగభూషణం, గాదగోని రవి, వల్లెపు ఉపేందర్‌రెడ్డిలు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర పాలకుల విధానాల మూలంగా పెరిగపోతున్న నిత్యవసర వస్తువుల ధరలు కనీస అవసరాలు తీర్చుకోలేని పేదల సంఖ్య దారుణంగా పెరిగిందని ప్రజలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండానే కొత్త కొత్త హామీలతో ప్రజలను మభ్యపెట్టి మళ్లీ ఎన్నికల్లో ఓట్లు దండుకొని అధికారాన్ని కాపాడుకోవాలని మతోన్మాద బిజెపి నియంతృత్వ బిఆర్ఎస్ ప్రయత్నిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. భారీ ప్రదర్శన బహిరంగ సభలను ప్రజలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు, వంగల రాగసుధ, డివిజన్ కార్యదర్శి మహమ్మద్, రాజాసాహెబ్, సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు జన్ను రమేష్, గాజుల వెంకటయ్య, అల్లి సాబ్ సురేందర్, జమున తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మంపేటలో ద్వజస్థంబానికి ప్రత్యేక పూజలు

**- జలాభిషేకం చేసిన మహిళలు**



**దుగ్గొండి, మే 29, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపేట గ్రామంలో యోగానంద లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో ద్వజస్థంబ పున:ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం రెండో రోజు ప్రజలు సు:ఖ సంతోషాలతో పిల్లాపాపలు చల్లంగా ఉండాలని వేదపండితులతో పూజలు నిర్వహించారు. ద్వజకుంబారాదణ, నిత్యాపూర్ణాహుతి, తీర్థ ప్రసాద గోష్టి, నిత్యహోమం, మూలమూర్తి హోమం, ద్వజస్థంబానికి మహిళలు జలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోడెం విద్యాసాగర్, పూజారులు ఆనందకుమారచార్యులు, అరుణ్‌కుమార్, శ్రీహరి, హర్షవర్ధన్, ఆదిత్య, అభిరామ్, శ్రీహరి, రామ్‌చరణ్, రాము, భరద్వాజ్, రామ్‌చరణ్, పాలడుగుల రాజేందర్, సౌడారపు శోభన్‌బాబు, సౌడారపు రాజు, తోటకూరి శ్రీనివాస్, శ్రీరాముల సంపత్, గంగాడి అశోక్‌రెడ్డి, యుగేందర్, నాగరాజు, దాసి నవీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫలితాల విడుదలపై హర్షం వ్యక్తం చేసిన ఎబిఎస్ఎఫ్



**నర్సంపేట, మే 29, ప్రభాతవార్త**

ఐదవ తరగతి పరీక్షా ఫలితాలపై ఇచ్చిన ఫిర్యాదులకు అధికారులు స్పందించి వెంటనే పరీక్షా ఫలితాలు విడుదల చేయడం పట్ల ఎబిఎస్ఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఐదో తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల చేయాలని ఎబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మొన్న వరంగల్ రీజనల్ కోఆర్డినేటర్ ద్వారా, ట్విట్టర్ ద్వారా సాంఘీక సంక్షేమ గురుకులాల కార్యదర్శి డా.రోనాల్డ్‌రాస్‌కు వినతిపత్రం అందించక సమస్యపై స్పందించి నేడు ఐదవ తరగతి ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల చేసినందుకు ఎబిఎస్ఎఫ్ సంఘం తరుపున సాంఘీక సంక్షేమ గురుకులాలో కార్యదర్శి డా.రోనాల్డ్‌రాస్, ఓఎస్‌డి చంద్రకాంత్‌రెడ్డికి సర్వేశ్వర్‌రెడ్డి, వరంగల్ జిల్లా ఆర్సీవోకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# సదనం ప్రారంభోత్సవానికి విజయవంతం చేయాలి



**గంభీరావుపేట, ప్రభాతవార్త :**

దేశ:లో ఎక్కడాలేని విధంగా రాష్ట్రంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సదనం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర బ్రహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యులు సంకెపల్లి సుమలతశర్మ అన్నారు. సోమవారం గంభీరావుపేట మండలకేంద్రంలో విలేకరు సమావేశ:ం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..హైదారాబాద్‌లోని గోపన్నపల్లిలో రూ.13కోట్లతో, ఆరెకరాల విస్థీర్ణంలో నిర్మించిన బ్రహ్మణ సదనంను ఈనెల 31 రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లుగా తెలిపారు. బ్రహ్మణ పక్షపాతి సీఎం కేసీఆర్ అన్నారు. బ్రహ్మణుల సంక్షేమానికి సీఎం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. భ్రహ్మణ సదనం ప్రారంభోత్సవానికి సిరిసిల్ల జిల్లా బ్రహ్మణులంతా తరిలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశ:లో బ్రహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు సంకెపల్లి సుధకర్‌శర్మ, బ్రహ్మణ సభ్యులు మాదవరావుశర్మ, శ్రీనివాస్‌శర్మ, కుమారశర్మ, శరత్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

**చెన్నారావుపేట, ఏప్రిల్ 29, ప్రభాతవార్త**

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) అనుబంధం చెన్నారావుపేట మండలంలో కంచ దూడయ్య అధ్యక్షతన ఎంపిడివో ఈ.భారతికి గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు గత 30 సంవత్సరాలుగా అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్న ఇప్పటి వరకు పర్మినెంట్ నోచుకోకపోవడం చాలా దారుణమని రాష్ట్ర ప్రభుత్వం మల్టీ పర్పస్ వర్కర్స్ విధానం తీసుకొచ్చాక గ్రామపంచాయతీలలో పనిభారం పెరిగిందని ఆదివారం పండుగ సెలవులు లేకుండా ప్రతి రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు పనులు చేయిస్తున్నారని దానికి తగిన విధంగా వేతనాలు పెంచడం లేదని కొత్త పీఆర్సీ రాష్ట్రంలో ప్రకటించాక అన్ని తరగతుల ఉద్యోగులకు వేతనాలు పెంచారు కానీ గ్రామ పంచాయతీ కార్మికులకు వివక్ష చూపుతూ వేతనాలు పెంచలేదని రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు కొత్త పీఆర్సీ ప్రకారం 19 వేల రూపాయల కనీస వేతనాలు అమలు చేయాలని, 51 జీవో సవరణ చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక స్టేటస్ ఇచ్చి పదోన్నతి కల్పించాలని ఐదు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఉద్యోగులందరినీ పర్మినెంట్ చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో పాటు ఆదివారము, పండుగ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుసుమ సురేష్, బొక్కల శ్యామ్‌కుమార్, భూక్య లింగన్న, ఎం.సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలి

**చెన్నారావుపేట, మే 29, ప్రభాతవార్త**

మండలంలో ప్రభుత్వ భూమిని కాపాడి నిరుపేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ చెన్నారావుపేట ఎమ్మార్వోకి సిపిఎం పోరాటాల కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సిపిఎం చెన్నారావుపేట మండలలం కార్యదర్శి లింగగిరి గ్రామంలో సర్వే నెంబర్ 289లో 69 ఎకరాల ప్రభుత్వ భూమి ఉండాలని, కొంత మంది వ్యక్తులు ఆక్రమించాలని ఆయన అన్నారు. ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకొని అసైన్డ్ భూమి పట్టా చేసుకున్న పట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిని పేదలకు పంచి వారికి ఇంటి స్థలాలు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం స్పందించి చర్య తీసుకోకపోతే ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యురాలు ముగ్గురోజు శారద తదితరులు పాల్గొన్నారు.

# దళితుల మధ్య చిచ్చు పెడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**- కాంగ్రెస్ నాయకులు**

*మంథని - ప్రభాతవార్త*



మంథని నియోజకవర్గంలో దళితుల మధ్యన చిచ్చుపెట్టే విధంగా బిఆర్ఎస్ నాయకులు వ్యవహరిస్తున్నారని ఈ పద్దతులు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి తోకల మల్లేశ్ పేర్కొన్నారు. సోమవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులు తమ నాయకుని మెప్పుపొందటానికి ఎమ్మెల్యే శ్రీధర్‌బాబును విమర్శి స్తున్నారని తమ నాయకున్ని విమర్శ చేసే ముందు ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. మంథని నియోజకవర్గంలో దళితులు దళిత వాడలు కాంగ్రెస్ హయంలోనే అభివృద్ధి చెందాయని ఆయన అన్నారు. జడ్పీ చైర్మన్ ప్రతి సమావేశంలో తమ నాయకుని పేరు ఉచ్చరించనిదే నిద్రపోదని కాంగ్రెస్ పార్టీ వారు కాని తమ నాయకుడు శ్రీధర్‌బాబు కాని ఏనాడు కూడ జడ్పీ చైర్మన్ పేరు ఉచ్చరించటం లేదన్నారు. దళితుల మధ్య చిచ్చుపెడుతూ సంబరపడే బిఆర్ఎస్ నాయకులు ఇప్పటికైన తమ పద్దతులు మానుకోవాలని ఆయన హెచ్చరించారు. మరోసారి తమ నాయకుని గురించి తప్పుగా మాట్లాడితే సహించేది లేదన్నారు. ఈ సమావేశంలో మంథని రాకేశ్, అక్కపాక సదయ్య, పీకల మల్లేశ్, కాసిపేట బాపు, కుదుదుల వెంకన్న, ఇందారపు అనిల్ తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని పెద్దపల్లి ఆర్డీఓ వెంకట మాధవ రావు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ వెంకట మాధవ రావు, మంథని ఆర్డీఓ వీరబ్రహ్మచారితో కలిసి ప్రజల సమస్యలను తెలుసుకొని ఆర్జీలను స్వీకరించారు. ఆర్డీఓ వెంకట మాధవ రావు మాట్లాడుతూ ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన ఆర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కరించాలని, దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచరాదని తెలిపారు. ప్రజావాణిలో మొత్తం 66 దరఖాస్తులు రాగా, రెవెన్యూ సంబంధిత దరఖాస్తులు 49, ఇతర శాఖలకు చెందిన 17 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులున్నారు.

# ప్రభుత్వ భూములు అర్హులకు పంచాలి

**బహుజన్ సమాజ్ పార్టీ నియోజకరవర్గ ఇన్చార్జి దాసరి ఉష**

*ఎలిగేడు,ప్రభాతవార్త :*

తెలంగాణలో ప్రభుత్వ భూములను భూమిలేని నిరుపేదలకు పెంచాలని బహుజన సమాజ్ పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష అన్నారు. సోమవారం మండలం శివపల్లి గ్రామంలోని జీవో నెంబర్ 59 ప్రకారం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు గుంతకు ఎక్కువ డబ్బులు కట్టాలని నోటీసులు ఇవ్వడం పై లబ్ధిదారులతో పాటు పెద్దపల్లి ఆర్డీవో కలిసి వివరించారు. జీవో నెంబర్ 59 కింద మార్కెట్ రేటులో ప్రకారం కట్టాలని ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. నిరుపేద కుటుంబాలు అంత పెద్ద మొత్తము డబ్బులు ఎలా కడతారని మార్కెట్ వేల్యూ ఎలా వేశారో తెలుపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్‌పార్టీ జిల్లా ఇన్చార్జి ఎం.చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు తోట వెంకటేశం పటేల్,కోశాధికారి సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు తోట



మధు,ఉపాధ్యక్షుడు నరసయ్య, కార్యదర్శి రమేష్‌లతో బహుజన సమాజ్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ బీరప్ప స్వామిని దర్శించుకున్న గొట్ట ముక్కుల

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



కురుమ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ బీరప్ప కమరావతుల కళ్యాణ మహోత్సవ వేడుకల్లో సోమవారం బిజెపి రాష్ట్ర నాయకుడు గొట్టముక్కల సురేష్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట బిజెపి నాయకులు పటేల్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, తిరుపతి,సాగర్,కొండ రవి,గొల్ల కురుమ సంఘం ప్రెసిడెంట్ కొండ తిరుపతి,రాజయ్య,వేముల బీరయ్య, చంద్రయ్య,మార ఓదెలు,ఆవుల చంద్రయ్య, ఐలయ్యయాదవ్,కురుమ సంఘం కులస్తులు పాల్గొన్నారు.

## కెసిఆర్ సేవాదళం జిల్లా ఉపాధ్యక్షుడిగా బింగి రాజు,యూత్ ఉపాధ్యక్షుడిగా వేల్పుల గట్టయ్య

*ఎలిగేడు,ప్రభాతవార్త :*



కెసిఆర్ సేవాదళం వ్యవస్థాపకులు మొహమ్మద్ అమీర్ కెసిఆర్ సేవాదళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొద్దుల లక్ష్మణ్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా ఉపాధ్యక్షుడిగా బింగి రాజు,జూలపల్లి యూత్ ఉపాధ్యక్షుడిగా వేల్పుల ఘట్టాలను నియమించినట్లు కెసిఆర్ సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండె వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెట్టి సతీష్,బొల్లంతయ్య,బొద్దుల సాయినాథులు పాల్గొన్నారు.

## అన్నదానం ఆలోచన మహాగొప్పది

**- జడ్పీ చైర్మన్ పుట్ట మధు**

*మంథని - ప్రభాతవార్త*



అన్నదానం చేయాలనే ఆలోచన చాలామంచిదని ఆకలితీర్చటంలో ఉన్న సంతృప్తి మరోదానిలో ఉండదని జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. సోమవారం మంథనిలోని రాజగృహాలో కొమురవెల్లి మల్లికార్జునస్వామి సన్నిధిలో మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్రం కోసం భవననిర్మాణం ఈనెల 31న చేపట్టే కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపుల ఆధ్వర్యంలో నిత్యాన్నదానానికి ముందుకు రావటం సంతోషకరమన్నారు. మున్నూరు కాపులంటే అన్నంపెట్టేవారిని మరోసారి నిరూపించారన్నారు. ప్రతి ఒక్కరు సామాజిక కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజతో పాటు పలువురు మున్నూరు కాపు సంఘ నాయకులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన శ్రీధర్‌బాబు

*మంథని రూరల్ - ప్రభాతవార్త*



మండలంలో ఇటీవల వివిధ కారణాలతో మృతిచెందిన వారి కుటుంబాలను సోమవారం ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు పరామా ర్శించారు. మండలంలోని లక్కే పూర్ గ్రామంలోని పడాల రాజేశ్వరి, ఊరగొండ రాజయ్య, తాటికొండ లక్ష్మి, తాటికొండ ప్రమీల ఇటీవల మృతిచెందగా అదేవిధంగా మంథని పట్టణంలో మహావాది చంద్రమౌళి, కాయిత లలితమ్మ కుటుంబసభ్యులను ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరామర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ నాయకుడు సెగ్గెం రాజేశ్, కాంగ్రెస్ నాయకుడు మేదరవేన పర్వతాలు యాదవ్, కిసాన్ కోఆర్డినేటర్ శశిభూషణ్‌కాచే, కాంగ్రెస్ నాయకుడు భండారి ప్రసాద్, పోలు శివ, వేల్పుల పోచం ఉన్నారు.

## అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**- పాల్గొన్న కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్**

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*



యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో తంత్రివర్యులు బ్రహ్మశ్రీ సజీవ్ నంబూద్రి గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి విగ్రహ పునర్ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అశేషమైన భక్తజనుల సమక్షంలో సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ హాజరై అయ్యప్ప స్వామి విగ్రహ పునర్ ప్రతిష్టాపన పూజా కార్యక్రమంలో సతీ సమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విగ్రహ పునర్ ప్రతిష్టాపన కార్యక్రమం అనంతరం స్వామివారు భక్తులకు ఎళ్లవేళలా సుఖ సంతోషాలను, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, భక్తుల కోర్కెలను తీర్చాలని వేడుకున్నారు. కార్యక్రమంలో మనాలి రాజ్‌ఠాకూర్, కాంగ్రెస్ నాయకులు రాజిరెడ్డి, విజేందర్ రెడ్డి, దేవునపల్లి చక్రపాణి, సీనియర్ నాయకులు తిరుపతి రెడ్డి, మార్క రాజేందర్, నరేష్, శ్రీను తదితరులున్నారు.

## ఆర్ట్ అండ్ క్రాఫ్ట్స్, చెస్ కోచింగ్ ముగింపు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ హైస్కూల్‌లో విక్టరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆర్ట్ అండ్ క్రాఫ్ట్స్, చెస్ కోచింగ్ క్యాంప్ సోమవారంతో ముగిసింది. ఇందులో భాగంగా విద్యార్థులు రకరకాల క్రాఫ్ట్స్ తయారు చేశారు. ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌ను 1 నుంచి 10వ తరగతి వరకు వారి విద్యాభ్యాసంతోపాటు నిర్వహించారు. ఇందులో భాగంగా పేపర్ క్రాఫ్ట్స్, పెయింటింగ్స్, డ్రాయింగ్స్, ఫ్లవర్ మేకింగ్, మరెన్నో గృహోపకరనాలు, కళాకృతులు నేర్పించారు. చెస్ రామయ్య ఆధ్వర్యంలో చెస్‌లో 30 మంది విద్యార్థులు శిక్షణ పొందగా, మండల స్థాయి పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. స్పోర్ట్స్ అండ్ గైడ్స్‌లో ప్రతిభా పురస్కార్ సర్టిఫికేట్స్, మెమొంటోస్ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి, కరస్పాండెంట్ వెంకటేశ్వర్ రావు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు రవీందర్ రెడ్డి, విక్టరీ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ పి.వరలక్ష్మి, చెస్ రామయ్య, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

# హామీల అమలులో ప్రభుత్వం విఫలం

**- బిజెపి నాయకుడు జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి**



**సైదాపూర్, ప్రభాత వార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి నాయకుడు జన్నపు రెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గొడిశాల గ్రామంలో బిజెపి కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రేషన్ కార్డు వెంటనే జారీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత బంధు పథకాన్ని మొక్కుబడిగా కాకుండా మండలంలోని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు పథకం అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ దత్తత గ్రామమైన ఎలబోతారం గ్రామంలో డబుల్ బెడ్ నిర్మాణాన్ని పూర్తి చేసి ఇల్లు లేని నిరుపేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ రెడ్డి, సైదాపూర్ ఎంపిటిసి సంతోష్, గుండ్లపల్లి సర్పంచ్ రవీందర్ రెడ్డి, రమేష్, సుంకరి చక్రి, శ్రీనివాస్, సందుపట్ల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు నమోదు చేయించుకోవాలి

**- ఆర్డీవో శ్రీనివాసరావు**



**సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :**
18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్క యువతీ యువకులు ఓటు నమోదు చేయించుకోవాలని సిరిసిల్ల ఆర్డీవో శ్రీనివాసరావు తెలిపారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు సోమవారం రోజు బిఎల్‌వోలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఈ నెల 25 నుండి జూన్ 23 వరకు ఇంటింటికి తిరిగి సర్వే చేసి ఫారం-6 ద్వారా దరఖాస్తులు స్వీకరించాలని ఓటరు నమోదు ప్రక్రియ సజావుగా పూర్తిచేయాలన్నారు. ఓటు హక్కు కలిగిన కుటుంబ సభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు కలిగి ఉండేలాగా ఫారం-8 దరఖాస్తు తీసుకోవాలన్నారు. బూత్ స్థాయి అధికారులకు ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారులకు ఓటు హక్కు నమోదుపై పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో సిరిసిల్ల తహసీల్దార్ విజయ్ కుమార్ ఎలక్షన్ నయాబ్ తహసీల్దార్ మనోజ్, ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మా వీధికి రోడ్డు వేయండి

**-12వ వార్డు వాసుల నిరసన**



**సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త :**
సీసీ రోడ్డు పోస్తామని కంకర పోసి 20 నెలలు అవుతున్నా సీసీ రోడ్డు పోయకుండా కంకర పోసి వదిలిపెట్టడంతో నడవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని 12వ వార్డు పోచమ్మ వీధి కాలనీవాసులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్డు పోస్తామని 20 నెలల క్రితం కంకర పోసి వదిలిపెట్టారని, వార్డుకు కావలసిన సీసీ రోడ్డును మరొక చోట పోశారని ఆరోపించారు. స్థానిక కౌన్సిలర్‌కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేదని ఈ రోడ్డుపై వాహనాలపై వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కంకర మీద నుండి బండ్లు పోతే కిందపడుతున్నామని అన్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి మా కాలనీకి వెంటనే సీసీ రోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోడం నాగభూషణం, కోడం శ్రీనివాస్, గడ్డం ప్రసాద్, కోడం సాయికుమార్, కోడం రాజు, కోడం లక్ష్మణ్, డాక్టర్ సత్యనారాయణ, మేరుగు కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## మధ్యప్రదేశ్‌లో ప్రభుత్వ పరంగా జూన్ 2న ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు మధ్యప్రదేశ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాసి నరహరి కి ఆహ్వానం**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధి వేడుకలను జూన్ 2న మధ్యప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించనున్నట్లు మధ్యప్రదేశ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా వాసి నరహరి ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ దశాబ్ధి వేడుకలను జూన్ 2న మహాకాల్ ఉజ్జయిన్ నగరంలో ఆ రాష్ట్ర గవర్నర్ మంగుభాయి పటేల్ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేడుకలకు ప్రిన్సిపల్ సెక్రటరీగా తనకు ఆహ్వానం అందించారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను మధ్యప్రదేశ్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం ఆ వేడుకలకు తనను ఆహ్వానించడం తెలంగాణ బిడ్డగా తనకు గర్వంగా ఉందని నరహరి ఐఏఎస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ తెలుగువారందరూ పాల్గొని వేడుకలను జయప్రదం చేయాలని ఆయన కోరారు.

## శానిటేషన్ పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 19 నుండి 27 వరకు స్పెషల్ సానిటేషన్ డ్రైవ్‌లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 1వ వార్డులో డ్రైనేజీలు, రోడ్డుకు ఇరువైపులా చెత్తాచెదారం పరిశుభ్రం చేయించి వార్డులో పలు సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డు ప్రజలు రోడ్డు డ్రైన్ సమస్యలు ఉన్నాయని తెలుపగా మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు సానుకూలంగా స్పందించి అతిత్వరలో మీ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి. శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు బొంగోని వీరన్న, మున్సిపల్ సిబ్బంది తదితరలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

**చందుర్తి, ప్రభాతవార్త :**
చందుర్తి మండలం కొత్తపేట గ్రామానికి చెందిన తీపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి(35) అనే వ్యక్తి ఇటీవల కుటుంబ కలహాలతో మరణించగా బాధిత కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి సోమవారం పరామర్శించారు. మనోహర్‌రెడ్డి వెంట నాయకులు సంజీవ్, శ్యామ్, మహేష్ తదితరులు ఉన్నారు.

## 20వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా గట్టు శ్రీనివాస్



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని 20వ వార్డులో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో 20వ వార్డు కౌన్సిలర్ దేశిని రాధ - సదానందం అధ్యక్షతన 20వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షులుగా గట్టు శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా దాస్యపు వెంకట నర్సయ్య, యూత్ అధ్యక్షులుగా జనగామ వీరేందర్, ఉపాధ్యక్షులుగా గండు శేఖర్, మహిళా కమిటి అధ్యక్షులుగా రాపెల్లి శైలజ, ఉపాధ్యక్షులుగా అంబాల సుమలత, సోషల్ మీడియా అధ్యక్షులుగా బుర్ర అజయ్, ఉపాధ్యక్షులుగా తాండూరు శ్రీకాంత్ లను వివిధ కుల సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొద్దుల రవీందర్, పార్టీ సీనియర్ నాయకులు నరెడ్ల రాజేశం, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని 1వ వార్డులో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో 1వ వార్డు కౌన్సిలర్ బొంగోని వీరన్న అధ్యక్షతన 1వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా బుర్ర సంపత్ గౌడ్, ఉపాధ్యక్షులుగా మల్లాడి శ్రీనివాస్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల నూతన భవన నిర్మాణానికి రూ. ఒక లక్ష 16 విరాళం అందించిన ప్రముఖ వ్యాపారి



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల జమ్మికుంట స్వర్ణ జయంతి ఉత్సవంలో భాగంగా పాఠశాల అభివృద్ధి కోసం (నూతన భవనం నిర్మాణం కోసం) ప్రముఖ వ్యాపారవేత్త ఆకుల రాజయ్య ఒక లక్ష పదహారు విరాళంగా అందించారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల అభివృద్ధికి ఒక లక్ష 16 రూపాయలు విరాళంగా అందించిన ప్రముఖ వ్యాపారవేత్త ఆకుల రాజయ్య ను పాఠశాల కమిటి సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి విద్యాపీఠం జిల్లా కార్యదర్శి తెల్లా రాజమౌళి, సమితి అధ్యక్షులు ఆవాల రాజారెడ్డి, ఉపాధ్యక్షులు గుండా తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి



**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట జిఎస్ఆర్ ఐటిఐ కళాశాల అధినేత ముష్కి వీరరాజు అల్లుడు క్రాంతి కుమార్ జమ్మికుంటలోని ప్రముఖ వ్యాపారి దిండిగాల మల్లయ్య తండ్రి నారాయణ ఆకాల మృతి పట్ల జమ్మికుంట మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మెటి సమ్మిరెడ్డి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయనతో పాటు బిఆర్ఎస్వీ నాయకులు ఆవుల తిరుపతి, రాఘవేంద్ర తదితరులు ఉన్నారు.

# యాదవులు ఐక్యంగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుండాలి

## - జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్



తంగళపల్లి, ప్రభాతవార్త : అగ్రహారం ఆలయ అభివృద్ధి కమిటీ మెంబర్‌లుగా ఎన్నికైన కొమ్మనబోయిన అభిమన్యు యాదవ్, మెరుగు జల యాదవ్‌లను జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ సోమవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ యాదవులు ఐక్యంగా ఉంటూ అన్ని రంగాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. యాదవులకు ఏ కష్టం వచ్చినా సహాయ, సహకారాలు అందిస్తూ ముందుంటానని పేర్కొన్నారు. ఆలయ కమిటీ మెంబర్లుగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘం ప్రధాన కార్యదర్శి అంబటి సంతోష్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు జడల శ్రీనివాస్ యాదవ్, గీస మధు యాదవ్, బొజ్జ మల్లేశం యాదవ్, శాభాష్‌పల్లి ఉపసర్పంచ్ కొమ్మనబోయిన తిరుపతి యాదవ్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు కొమ్మనబోయిన సంతోష్ యాదవ్, యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వరం కళ్యాణలక్ష్మి

## - ఎంపీపీ పడగల మానస



**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి, మండేపల్లి గ్రామాలలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ పడగల మానస చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ పథకాలు నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు వరంలా మారాయన్నారు. ఈ చెక్కుల మంజూరుకు కృషిచేసిన సీఎం కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు లబ్ధిదారుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు అనిత, శివజ్యోతి, మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు గజబీంకార్ రాజన్న, టౌన్ అధ్యక్షుడు జగన్, ఆర్‌ఐ మధు, కోడం సంధ్యారాణి, రామాగౌడ్, అనిల్, జగత్, రమేష్, లక్ష్మారెడ్డి, అరవింద్, లింగం, ఎంపిటిసి స్వప్న లింగం, ప్యాక్స్ ఛైర్మన్ బండి దేవదాస్, మండల బిఆర్‌ఎస్ జనరల్ సెక్రటరీ మధన్‌రెడ్డి, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా గడ్డం శేషాద్రి



**తంగళపల్లి, ప్రభాతవార్త :**

హైదరాబాదులోని శ్రీకృష్ణదేవరాయ భాష నిలయంలో టిఈపీసీఓఏ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి సమావేశం సోమవారం జరిగింది. ఈ సమా వేశంలో పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ చేస్తున్న పనులు, అంశాలపై చర్చించారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి గ్రామ పంచాయతీలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి పనులను నిరంతరం కంప్యూటరీకరణ చేస్తూ గ్రామ అభివృద్ధికి తోడ్పడుతున్నామని తెలిపారు. నేడు గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయి, రాష్ట్రానికి అవార్డులు వస్తున్నాయి అంటే గ్రామంలో జరిగే పనులను ఆన్‌లైన్‌లో క్రమపద్ధతిన పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ నమోదు చేయడమేనని వారు పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితిలో రాత్రి, పగలు తేడా లేకుండా పనిచేస్తున్న మమ్మల్ని ప్రభుత్వం గుర్తించి జీవో 60ని అన్ని జిల్లాలో వర్తింపజేయాలని కోరారు. ఒకేరకమైన పనిచేస్తున్న వారందరికీ 22750 రూపాయల కనీస వేతనం ప్రభుత్వం అందించాలని పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు విజ్ఞప్తి చేశారు. అనంతరం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళపల్లి మండలానికి చెందిన గడ్డం శేషాద్రిని తెలంగాణ ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జిల్లా అధ్యక్షులు, పాల్గొన్నారు.

# భూ వ్యవహారంలో న్యాయవాదిపై బాధితుని ఫిర్యాదు

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

భూ వ్యవహారంలో ఓ న్యాయవాది తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొంటూ చొక్కాల తిరుపతి అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ గ్రామానికి చెందిన చొక్కాల తిరుపతి అనే వ్యక్తి నాంపల్లి గ్రామంలో తన భూమిని సిరిసిల్లకు చెందిన ఓ న్యాయవాదికి విక్రయించినట్లు తెలిపాడు. భూ రిజిస్ట్రేషన్ చేసినప్పటికీ తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వడం లేదని ఎలాగైనా తనకు న్యాయం చేయాలని కోరుతూ పోలీసులను ఆశ్రయించాడు. బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# బీరప్ప స్వామి పట్నాల మహోత్సవంలో పాల్గొన్న బిజెపి నేత ఏగోలపు



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో గొల్ల కురుమ కులస్థుల ఆరాధ్య దైవం శ్రీ బీరప్ప స్వామి పట్నాల మహోత్సవంలో సోమవారం బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ బీరప్ప స్వామి దీవెనలతో నియోజక వర్గంలో ప్రజలు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. అనంతరం గొల్ల కురుమ కులస్థులు ఆయనను ఘనంగా సన్మానించారు.

# ఘనంగా నేత్రదాత సంస్మరణ సభ




**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలంలో నేత్రదాత ఇండ్ల బుచ్చి మల్లవ్వ సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించి, కుటుంబ సభ్యులకు అతిథులు ఎంపిటిసి బోడకుంట చిన్న స్వామి, వార్డు సభ్యులు రామినేని సునీల్ చేతుల మీదుగా జ్ఞాపికను కుటుంబ సభ్యులకు అందజేసి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ భీష్మాచారి అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వర్లు, సారంగం, ప్రసాద్, సంతోష్, యంబాడి కొమురయ్య, క్యాతం వెంకటేశ్వర్లు, డాక్టర్ వేణు పాల్గొని కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలిపారు. సమాజ హితాన్ని కోరి నేత్రదానం చేసిన దాత కుటుంబానికి అధ్యక్షుడు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, వాసు, లయన్ రాజేందర్, లయన్ త్రివేది, భీమనపల్లి పృథ్వీరాజ్ అభినందనలు, ధన్యవాదములు తెలిపారు.

# ఆధ్యాత్మిక వికాసానికి నిలయాలు దేవాలయాలు

## - హుస్నాబాద్ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్



**సైదాపూర్, ప్రభాత వార్త:**

ఆధ్యాత్మిక వికాసానికి నిలయాలు దేవాల యాలని హుస్నాబాద్ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్ అన్నారు. సోమవారం మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు హుస్నాబాద్ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్ ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... దేవాలయాలు మనిషి యొక్క ఆధ్యాత్మిక ఉన్నతికి దోహదం చేస్తాయని తద్వారా ప్రజలు సంస్కృతి, సాంప్రదాయాలు పాటించుకుంటూ వారి యొక్క వ్యక్తిత్వాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దుకుని మెరుగైన సమాజం కోసం కృషి చేస్తారని అందుకే పెద్దలు ప్రతి ఊర్లో గుడికి, బడికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారని అన్నారు. దుద్దెనపల్లి గ్రామంలో ముదిరాజ్ కులస్థులు, ప్రజలు, పిల్లలు, పెద్దలు ఆనందోత్సవాలతో శ్రీ పెద్దమ్మ తల్లి పండుగను నిర్వహించుకున్నారు.

# ప్రజాగర్జన బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన సిపిఐ నాయకులు




**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఛలో కొత్తగూడెం ప్రజాగర్జన బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను సిపిఐ నాయకులు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ కొత్తగూడెంలో జరుగుతున్న ప్రజాగర్జన బహిరంగ సభకు కార్మికులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సిపిఐ మండల కార్యదర్శి మంచికట్ల రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు అజ్జ వేణు, జిల్లా నాయకులు సోమ నాగరాజు, వడ్డేపల్లి లక్ష్మణ్, చంద్రం, బాలరాజు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# మరుగుదొడ్లు నిర్మించాలని తహసీల్దారుకు వినతి




**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యా లయ ఆవరణలో మూత్రశాలలు లేక కార్యాలయానికి వచ్చే ప్రజలు పలు అవస్థలు పడుతున్నారని సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజువీర్, ఎంపీటీసీ సభ్యుడు రాజేందర్‌రెడ్డి సోమవారం తహసీల్దార్ మధుసుధన్‌రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. వివిద పనుల నిమిత్తం ప్రతి నిత్యం రెవెన్యూ కార్యాలయంకు వచ్చే ప్రజలకు మరుగుదొడ్లు లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటులన్నారని వినతి పత్రంలో వివరించారు. భూ క్రయవిక్రయాలకు వచ్చే ప్రజలకు రిజిస్ట్రేషన్‌కై గంటల తరబడి నిఇరిక్షించవలసిన పరిస్థితి నెలకొంది. సరైన వసతులు లేకపోవడంతో మహిళలు సైతం ఇబ్బందులు ఎదుర్కొవలసిన పరిస్థిఇతి నెలకొని ఉందని తహసీల్దార్ దృష్టిఇకి తీసుకెళ్ళారు. తక్షణం మండల పరిషత్ నిధుల ద్వారా మరుగుదొడ్లు నిర్మించి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కోరారు.

# అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌పార్టీలో చేరికలు

**చింతపల్లి,29మే,ప్రభాతవార్త:**

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరికలు జరుగుతున్నాయిున దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీజిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం చింతపల్లి మండలం చాకలిశేరిపల్లి గ్రామంలో పలువురు ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22ఏండ్ల రాజకీయ ప్రస్థానం ఉన్న బిఆర్ఆర్ఎస్ పార్టీ తిరుగులేని రాజకీయ శక్తిగా మారడంతోపాటు దేశ రాజకీయాలను ప్రభావితం చేస్తున్నదన్నారు. జాతీయ రాజకీయాలలో తనదైన ముద్ర వేసిందన్నారు.బిఆర్ఎస్ జెండా ప్రాముఖ్యత గురించి ప్రజలకు వివరించి చైతన్యపరచాలని పార్టీ శ్రేణులను కోరారు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న తొమ్మిదేండ్ల పాలనలో అబ్బురపరిచే ప్రగతి సాధించామని అన్నారు.ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు.పార్టీలో చేరినవారిలో బిజెపి గ్రామశాఖ అధ్యక్షుడు మామిడి మల్లేష్, బిజెపి మాజి గ్రామశాఖ అధ్యక్షుడు పుప్పాల జంగయ్య, కాంగ్రెస్ నాయకులు ముచ్చర్ల మహేష్, బూడిద శ్రీశైలం, బూడిద శ్రీను,ముచ్చర్ల వెంకన్న,ముచ్చర్ల శంకరయ్య, ముచ్చర్ల అంజయ్య, జినుకుంట్ల సత్యనారాయణ, పగడాల వెంకటయ్య కుటుంబ సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా



మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటి చైర్మన్, చింతపల్లి జెడ్‌పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్ర శేఖర్‌రెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు మాస బాస్కర్, ఉడుత అక్రమ్, అండేకార్ వెంకటేష్; పొగాకు శ్రీశైలం, కేతావత్ శ్రీను నాయక్, కేశగోని రవీందర్,మర్ల వెంకటయ్య, ఎండి ఖాలేద్, రమావత ˘మాంతత్య నాయక్, ముద్దం కష్ణయ్య, రాములు, నక్కమోని పరమేష్; సిమర్ల శ్రీను యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయ నిర్మాణానికి 50వేల విరాళం

**దేవరకొండ,29మే,ప్రభాతవార్త:**

సృష్టిలో ఆధ్యాత్మికతను మించిన ఆనందం మరొకటి ఉండదని అఖిల భారత ఆదివాసి జాతీయ కాంగ్రెస్ కోఆర్డినేటర్ నేనావత్ కిషన్ నాయక్ అన్నారు.సోమవారం ఉమ్మడి ముదిగొండ గ్రామ పంచాయితి పరిధిలోని జర్పుల తండాలో శ్రీశ్రీశ్రీ తుల్జ భవాని అమ్మవారి దేవాలయ నిర్మాణానికి తన వంతు విరాళంగా 50వేల రూపాయల చెక్కును దేవాలయ సేవా సమితి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భక్తితో వ్యవహరించాలని కోరారు. భక్తితోనే ముక్తి లభిస్తుందని అభిప్రాయపడ్డారు. దేవాలయం కోసం అహర్నిషలు శ్రమిస్తున్న సభ్యులను ఆయన అభినందించారు. ప్రజలు కూడా తమ శక్తికొలది అమ్మవారి దేవాలయ నిర్మాణానికి విరాళాలు అందజేస్తే ఎంతో మేలు అవుతుందని కిషన్ నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో నేనావత్ కుమార్ నాయక్,జరుపుల కోటేష్ నాయక్, బిచ్చనాయక్, శంకర్‌నాయక్, శ్రీనివాస్ నాయక్, కృష్ణ నాయక్, శంకర్



నాయక్, శివ, కళ్యాణ్ కృష్ణ, బాలు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జూన్ 30వరకు మహాజన సంపర్క్ యోజన

**కొండమల్లేపల్లి, మే 29 ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ మండల కార్యవర్గ సమావేశం కొండమల్లేపల్లి మండలకేంద్రంలో అధ్యక్షులు బొడిగె సాంబశివగౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ/్యలు కర్నాటి సురేష్ కుమార్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ కేంద్దరంలో భారతీయ జనతాపార్టీ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా మే 30 నుంచి జూన్ 30వరకు మహాజన సంపర్క్ యోజన నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి ప్రతి గడపకు కార్యకర్తలంతా కలిసి ప్రచారం చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు శివకర్ బాబులాల్, యూమోర్చ జిల్లా కార్యవర్గ సభ/్యలు భూతరాజ్ భరత్ కుమార్, మండల ఉపాధ్యక్షులు కుంభం యాదగిరిగౌడ్, ప్రధాన కార్యదర్శి జితేందర్, కార్యదర్శి చిలువేరు శ్రీధర్, మైనార్టీ మోర్చా మండల అధ్యక్షులు ఎండి జహీర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు



తమ్ముడబోయిన తారయ్య, గుద్దేటి యాదయ్య ఎర్ర వెంకటేశ్వర్లు, బూత్ అధ్యక్షులు కొండమీది మల్లేష్, పరమేష్, రాకేశ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**కొండమల్లేపల్లి, మే 29 ప్రభాతవార్త**

గ్రామాల అభివృద్ధే బిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని జడ్‌పిటిసి సలహాదారుడు, బిఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి పసునూరి యుగేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని 8,9,10 వార్డులలో జడ్‌పిటిసి నిధులతో అండర్ డ్రైనేజీ పనులను కొబ్బరికాయ కొటి ట ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అధికారంలో గ్రామాలకు పల్లెలకు మహర్ధశ వచ్చిందని అన్నారు. సిఎం కెసిఆర్ సారథ్యంలో గ్రామాలు, పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. పట్టణంలోని 8,9,10 వార్డులలో జడ్‌పిటిసి నిధులతో అండర్ డ్రైనేజీ పనుల చేపడుతున్నామని అన్నారు. కార్యక్రమంలో



వార్డు సభ్యులు బొడిగె శంకర్‌గౌడ్, జవహర్‌నాయక్, తోటపల్లి కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ చుండూరు వెంకటేశ్వర్లు, గొగికార్ పవన్‌కుమార్, శ్రీనివాసులు, సిరందాసు రవి, వస్కుల వెంకటేశ్, కూన్‌రెడ్డి రమేష్, మాధవ్‌రాజు, రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విగ్రహావిష్కరణలో పాల్గొన్న బిల్యానాయక్

**దేవరకొండ,29మే,ప్రభాతవార్త:**



మండలంలోని గొట్టిముక్కల గ్రామపంచాయితీ పరిధిలోని జర్పుల తండాలో ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అమ్మమ్మ రుక్కమ్మ, తాతయ్య బిచ్చ నాయక్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సోమవారం టిపిసిసి మెంబర్, కాంగ్రెస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గం సీనియర్ నాయకులు కేతావత్ బిల్యా నాయక్ పాల్గొన్నారు.విగ్రహ ఆవిష్కరణ అనంతరం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జగన్‌లాలు నాయక్, నేనావత్ కిషన్‌నాయక్, కొర్ర నాగరాజు, జైపాల్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన కలియుగ హరిహర క్షేత్ర వేడుకలు


**చింతపల్లి,29మే,ప్రభాతవార్త:**



చింతపల్లి మండలం వింజమూరు గ్రామం నాగార్జున సాగర్ హైవేపై నూతనంగా సువిశాల ప్రదేశంలో నిర్మితమైన శ్రీ కలియుగ హరిహర క్షేత్ర దేవాలయ ప్రతిష్టాపన మహోత్సవం వేడుకలు సోమవారం ప్రారంభమయ్యాయి.ఆలయాన్ని వ్యవస్థాపకులు కావేటి ఫకీరా యాదమ్మ ఆధ్వర్యంలో మహాప్రతిష్టా మహోత్సవం,తదితర పూజా కార్యక్రమాలు సోమవారం నుండి బుధవారం వరకు వేద పండితులచే నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా సోమవారం పలు పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# వాసవీమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

**కొండమల్లేపల్లి, మే 29 ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని సాగర్‌రోడ్డులో గల వాసవీమాత ఆలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఆలయ కమిటీ, పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను కుంకుమార్చన, పుష్పార్చన, మంగళహారతులు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం పట్టణాధ్యక్షుడు ఊరే జనార్ధణ్, కార్యదర్శి గౌరు వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాసవీమాత వార్షికోత్సవ కార్యక్రమాల్లో భక్తులు, సంఘం ప్రతినిధులు, అధిక సంఖ్యలో పాల్గొని పూజాకార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరారు.

## అనాధలకు అండగా అన్నేపర్తి జ్ఞాన సుందర్

అడ్డగూడూరు ప్రభాతవార్త:

తుంగతుర్తి నియోజకవర్గంలోని అడ్డగూడూరు మండలం చిర్రగూడూర్ గ్రామంలో బొడ్డు నాగయ్యలక్ష్మి దంపతులు చనిపోయారు. ఇటీవల తండ్రి చనిపోయిన పిల్లలను ఎవరైనా ఆదుకోవాలని సోషల్ మీడియాలో వచ్చిన సమాచారానికి స్పందించిన జ్ఞానసుందర్ పిల్లల గణేష్, కావ్య, సంపత్‌లను తల్లిదండ్రులను కోల్పోవడంతో అనాధలుగా మారిన పిల్లలను టీపీసీసీ సీనియర్ నాయకులు అన్నెపర్తి జ్ఞానసుందర్ ఓదార్చి సోమవారం అనాధ పిల్లలకు అండగా రూ.5వేలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అమ్మ



నాన్నలు చనిపోయి అనాధలుగా మిగిలిన పిల్లలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని అన్నేపర్తి జ్ఞానసుందర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిత్తలూరి సోమనారాయణ, వల్లంభట్ల రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల(సీఐటీయు) సమ్మె నోటీసు ఎంపీడీఓకు అందజేత

వలిగొండ ప్రభాతవార్త:



గ్రామపంచాయతీ కార్మికులుగా పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన వాగ్ధానాల అమలును విస్మరించిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా సీఐటీయు ఆధ్వర్యంలో చేపట్టె సమ్మె నోటీసును సోమవారం ఎంపీడీఓ గీతారెడ్డికి అందించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎడవెల్లి ఎల్లమయ్య మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం కావడంతో రాష్ట్ర వ్యాప్తంగా సమస్యలు పరిష్కారానికి తలపెట్టే సమ్మెను గ్రామపంచాయతీ కార్మికులు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉక్కుర్తి యాదయ్య, ఇంజమూరి స్వామి, ఉక్కుర్తి రాములు, మారబోయిన జనార్ధన్, హేమలత, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత

రాజాపేట ప్రభాతవార్త:



మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందిన భూపతి ఎల్లయ్య, కుందేళ్ళ రాజయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. ఇదే గ్రామానికి చెందిన కట్కూరి మల్లారెడ్డి కుమారుడు కట్కూరి విజయ్‌కుమార్‌రెడ్డి(కుషాయిగూడ శ్రీ రాంబేకరి యజమాని) సోమవారం రెండు కుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఎడ్ల శ్రావణ్‌కుమార్‌రెడ్డి, తాండూర్ రవి, గడ్డం కపిల్, భూపతి బాబురావు, రాసమల్ల కరుణాకర్, రాసమల్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయమైన డిమాండ్‌ను పరిష్కరించాలంటూ దీక్షలు

రాజాపేట ప్రభాతవార్త:

మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసరప్రాంత గ్రామాల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతూ సోమవారం 293వ రోజు చుట్టు ఉన్న గ్రామప్రజల సమక్షంలో మహిళలు, యు వకులు, పెద్దలు బింగి లక్ష్మి, చల్లురిచిన్న పోచయ్య, గంధమల్ల వెంకటేశం, బురెల శ్రీనివాస్, అదెపుభాస్కర్, శ్యామల పరమేష్, గోళి కిరన్, కలకుట్ల కొమురయ్య, కొమ్మగాని శాంతయ్య,బల్ల నరహరి, కటకం నగేష్, కటకం శివ, కటకం ప్రశాంత్, కటకం గణేష్, బల్ల బలరాజు, గణపురం నర్సింహులు, లెల్లెపటి పాపిరెడ్డి, ఎలిగేటి మహేష్, ఎండి.హుసేన్, లెల్లపాటి నర్సిరెడ్డి, తటి ప్రభాకర్, పాముసత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహారాదీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల జెఏసి నాయకులు పాల్గొన్నారు.



## బిజెపి నేత జిట్టా ఆధ్వర్యంలో అలాయి-బలాయి కార్యక్రమం

భువనగిరి ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది ఏళ్ల అయిన సందర్భంగా ఉద్యమకారుల అలాయి బలాయి కార్యక్రమాన్ని జూన్ 4వ తేదీన భువనగిరి పట్టణంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు బీజేపీ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి విలేకరుల సమావేశంలో తెలిపారు. తొమ్మిదేళ్ల కాలంలో ప్రనజల కల సహాకారం అయ్యిందా అనే అంశంపై ఆటపాట మాట ముచ్చటగా సభ కొనసాగనుందని వెల్లడించారు. మలిదశ ఉద్యమానికి వేదికరంచిన బెల్లీ లలితకళ ప్రాంగణంలో సభ జరగనుందని ఈ సభకు పార్టీలకు అతీతంగా అందరూ పాల్గొంటారని భువనగిరి పారలమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్, బీజేపీ నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, ఈట రాజేందర్, బూర నర్సయ్య గౌడ్, ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రులు జూపల్లి కృష్ణారావు, సిపిఐ, సిపిఎం పార్టీల నాయకులతోపాటు మేధావులు, విద్యావంతులు పాల్గొననున్నారని జిట్టా తెలిపారు. రాష్ట్రం ఏర్పాటు అనంతరం టిఆర్ఎస్ కాస్త బిఆర్ఎస్ అయ్యింది తప్ప సామాన్యులకు ఒరిగిందేమి లేదని విమర్శించారు. తొమ్మిదేళ్లను దశాబ్ది ఉత్సవాలుగా పిలుస్తూ నయవంచనకు కేసీఆర్ తెలిపాడని నిషితంగా విమర్శించారు. అనంతరం చలో భువనగిరి గోడపత్రికను జిట్టా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్ గౌడ్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## సిపిఐ ప్రజా గర్జనను జయప్రదం చేయండి: చిగుళ్ల లింగం

రాజాపేట ప్రభాతవార్త:

జూన్ 4వ తేదీన భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో లక్ష మందితో జరిగే ప్రజా గర్జనను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం కోరారు. సోమవారం రాజాపేటలో గోడపత్రికలను ఆవిష్కరించి మాట్లాడుతూ.. దేశంలోని, రాష్ట్రంలోని ప్రజా సమస్యలు పరిష్కారం చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులు ఎల్ఐసి, రైల్వే టెలికాం, విమాన సంస్థలు, నౌకాశ్రయం, ఆయిల్ కంపెనీ, రక్షణ పరిశోధన రంగాలను ప్రైవేటికరణ చేయాలనే ఆలోచనను వెంటనే విరమించుకోవాలని అన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, పెట్రోల్ రూ.59, డీజిల్ రూ.40, వంట గ్యాస్ సిలిండర్ రూ.500 సామాన్యులకు అందుబాటులోకి తేవాలని అన్నారు.



రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేయాలని, అర్హత కలిగిన వారందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలనే డిమాండ్‌తో జరుగుతున్నటువంటి ఈ బహిరంగ సభలో వేలాదిమంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి ఇంజ హేమలత, దయ్యాల సిద్ధులు, బొద్దుల ఆదినారాయణ, నంద మల్లేశం, రచ్చ నర్సింలు పాల్గొన్నారు.

## మహిళా కార్మికులకు ఘన సన్మానం

వలిగొండ ప్రభాతవార్త:



మేడే ముగింపు ఉత్సవాల సందర్భంగా సోమవారం మండలంలోని టేకులసోమారంలో పనిచేస్తున్న మహిళా కార్మికులకు సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మేడే ఉత్సవాలలో భాగంగా జెండా ఆవిష్కరించి, గ్రామపంచాయతీ కార్మికురాలును, అంగన్వాడీ టీచర్లను, ఆశవర్కర్లను, ఫీల్డ్ అసిస్టెంట్‌లను సీపీఎం ఆధ్వర్యంలో రెకల లక్ష్మమ్మ, జానకి రామయ్య జ్ఞాపకార్ధం సన్మానించి ఒక్కొక్కరికి 5కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, కార్యవర్గ సభ్యులు శ్రీశైలం, సీనియర్ నాయకులు రేఖల లక్ష్మినారాయణ, ఈర్లపల్లి ముత్యాలు, చేగూరి నాగేష్, దండే నర్సిరెడ్డి, దేశపాక రవి, యాదిరెడ్డి, తండ వెంకటేశం, నరహరి, చేగూరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కోలాట బృందానికి దైద ఆర్థిక సహాయం

కట్టంగూర్, మే 29 (ప్రభాతవార్త

కోలాట బృందానికి గజ్జల కొనుగోలు కొరకు నిధులను సమకూర్చి, వారికి చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చారు నకిరేకల్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దైద రవీందర్. ఈమేరకు సోమవారం ఆయన మండల కేంద్రంలోని అంబేద్కర్‌నగర్ కాలనీలో కోలాటం నేర్చుకుని స్వయం ఉపాధి పొందుతున్న కోలాటం బృందాన్ని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా వారికి గజ్జల కొనుగోలు నిమిత్తం రూ.15,116లను అందజేసి వారికి తోడ్పాటునందించారు. వారిని ఉద్దేశించి దైద రవీందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చుకోవాలని, స్వయం ఉపాధితో ఎదగాలన్నారు. కోలాట బృందానికి ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్, మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, గౌడ సంఘం అధ్యక్షులు కొంపెల్లి యాదయ్యగౌడ్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రెడ్డిపల్లి వీరస్వామి, వార్డుసభ్యులు కాపుగంటి గోపి, ఊట్కూరి లక్ష్మీశ్రీను, కోలాట బృందం సభ్యులు ఊట్కూరి జ్యోతి, మేడి భద్రమ్మ,ఈశ్వరమ్మ, వెంకమ్మ, సుజాత తపాల్గొన్నారు.



# పండుగ వాతావరణంలో వైభవోపేతంగా దశాబ్ది వేడుకల నిర్వహణ

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ






**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** పండుగ వాతావరణంలో వైభవోపేతంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తెలిపారు. సోమవారం హైదరాబాద్ నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర ఉన్నత స్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, డిసిపి వైభవ్ గైక్వాడ్‌లతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. సిఎస్ శాంతకుమారి మాట్లాడుతూ జూన్ 2 నుంచి జూన్ 22 వరకు రాష్ట్ర దశాబ్ది వేడుకలలో మన ప్రగతి చాటే విధంగా ఘనంగా నిర్వహించాలని అన్నారు. రైతు దినోత్సవం, ఊరూర చెరువుల పండుగ నిర్వహణ పట్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. రైతు దినోత్సవం నాడు జిల్లాలో రైతు వేదికలో పండగలు జరగాలని అన్నారు. రైతు దినోత్సవం, ఊరూర చెరువుల పండుగ నిర్వహణకు జిల్లాలో అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పారిశ్రామిక ప్రగతి, సాగునీటి రంగంలో సాధించిన విజయాలు తెలియజేయాలని అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం ఏర్పాటు చేసిన నూతన జిల్లాలు, మండలాలు, గ్రామాల వివరాలు తెలియజేయాలని అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి సాధించిన విజయాలు ఘనంగా చాటాలని సిఎస్ అన్నారు. మిషన్ భగీరథ కింద ఇంటింటికి తాగునీటి సరఫరా, గిరిజనోత్సవం, పెరిగిన పచ్చదనం, విద్యా శాఖలో సాధించిన ప్రగతి పక్కాగా తెలియజేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ మాట్లాడుతూ జూన్ 2న ఉదయం అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పించి కలెక్టరేట్ ప్రాంగణంలోని పరేడ్ గ్రౌండ్‌లో వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జడ్పి సీఈవో శ్రీనివాస్, డిఈవో మాధవి, డిఆర్‌డిఓ శ్రీధర్, ఉపాధి అధికారి వై.సంపత్ రావు, జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ ఖాన్, బిసి సంక్షేమ అధికారి రంగారెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి, డిసిఓ మైకెల్ బోస్, మైనారిటీ సంక్షేమాధికారి మేరాజ్ మహమూద్, డిసిహెచ్‌ఎస్ శ్రీధర్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, ఉద్యానవన అధికారి జగన్మోహన్ రెడ్డి, ఇపిఓ చంద్రమౌళి, సిపిఓ రవీందర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి కల్పన, మున్సిపల్ కమీషనర్లు, ఇతర మండల, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి ప్రసాద్ తదితరులున్నారు.

# 9 ఏళ్ల మోడీ పాలన ప్రజలకు మరింత చేరువైంది

## - రాష్ట్రంలో పెరిగిన బీజేపీ గ్రాఫ్ ఓటింగ్ శాతం

## - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కళ్యాణ్‌చంద్ర



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** 2014లో అధికారంలోకి వచ్చిన కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం 9 ఏళ్ల విజయవంతమైన పాలనను కొనసాగించిందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ ఆలోచనతో మోడీ ప్రభుత్వ ఏళ్ల ప్రయాణం దిగ్విజయంగా పూర్తి చేసుకుందని, దేశ ప్రజలంతా మోడీ ప్రభుత్వ పనితీరుపై పూర్తి విశ్వాసం, నమ్మకంతో ఉన్నారని తెలిపారు. బీజేపీ మనసుగెలిచి మరింత చేరువైందన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం 9ఏళ్ల పాలన దిగ్విజయంగా పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ జాతీయ నాయకత్వం ఈనెల 30 నుండి నెలరోజులపాటు మహా సంపర్క్ అభియాన్ పేరిట కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. ఇందులో భాగంగా మోడి ప్రభుత్వం ఇన్నేళ్లలో సాధించిన ప్రగతి, అభివృద్ధి, విజయయాలు, పథకాలు, వివిధ కార్యక్రమాల మధ్యకు తీసుకువెళ్లే విధంగా కార్యచరణ చేపట్టిందన్నారు. నేడు భారతదేశాన్ని ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా మోడి ప్రభుత్వం తీర్చిదిద్దిందన్నారు. దేశంలోని అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కోసం అనేక పథకాలను తీసుకువచ్చిన ఘనత మోడి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కొన్ని కొన్ని వేదికల ద్వారా విస్తృతమైన తప్పుడు ప్రచారాలను ప్రజల్లోకి తీసుకుపోయి ప్రజల దృష్టి మరల్చి రాబోయే ఎన్నికల్లో లబ్ధి పొందాలనుకోవడం అవివేకమన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ విషయంలో పగటి కలలు మానుకుంటే మంచిదని హితవు పలికారు. తెలంగాణలో కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని దీటుగా ఎదుర్కొని నిలిచేది కేవలం భారతీయ జనతా పార్టీయేనని, ప్రత్యామ్నాయ శక్తిగా రాష్ట్రంలో నిలిచేది కూడా బీజేపీయే అని ఈ సందర్భంగా చెప్పారు.

# 2023 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

## - జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** జిల్లాలో 2023 అక్టోబర్ 1 నాటికి జిల్లాలో ఫోటో ఎలక్ట్రోరల్ రోల్ ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ సూచించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 2023 అక్టోబర్ 1 నాటికి ఫోటో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తెలిపారు. మే 25 నుండి జూన్ 23 వరకు బిఎల్‌ఓల ద్వారా ఇంటింటికి వెళ్లి ధృవీకరిస్తారని, జూన్ 24 నుండి జూలై 24 వరకు పోలింగ్ కేంద్రాల రేషలైజేషన్, వ్యత్యాసాల తొలగింపు, ఫోటో ఇమేజ్‌ల మెరుగుపరచడం, పోలింగ్ కేంద్రాల బౌండరీలో మార్పులు, చేర్పులు, నియంత్రణ పట్టికలో సవరణలను నిర్వహించడం జరుగుతుందని, దేవాలయాలు, ప్రార్థన మందిరాలలో ఉన్న కేంద్రాలను తరలించడం, జూలై 25 నుంచి 31 వరకు ఫార్మ్ 1 నుండి 8 వరకు తయారు చేయడం, సప్లిమెంట్స్, ఇంటిగ్రేటెడ్ డ్రాఫ్ట్ రోల్ సిద్ధం చేయడం, ఆగస్టు 2 నుండి 31 వరకు డ్రాఫ్ట్ రోల్‌పై వచ్చిన అభ్యంతరాలను ఫర్యాదులను స్వీకరించి, స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించి ఫిర్యాదులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అక్టోబర్ 4న ఓటర్ల జాబితా తుది ప్రచురణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, హుజూరాబాద్ ఆర్డిఓలు ఆనంద్‌కుమార్, హరిసింగ్, డిఆర్డిఓ శ్రీలత, బిఎస్పి పార్టీ ప్రతినిధి గోలి అనిల్‌కుమార్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, బీజేపీ పార్టీ ప్రతినిధి బండ రమణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కె.పద్మాకర్‌రెడ్డి, సిపిఐ(ఎం) పార్టీ ప్రతినిధి మిట్కూరి వాసుదేవరెడ్డి, సిపిఐ కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఎంఐఎం పార్టీ ప్రతినిధి ఎండి.అమన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కరం చూపాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్





**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన ఫిర్యదులను సత్వర పరిష్కరం చూపాలని జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా సమీకృత కార్యలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 53 ఫీర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న ఫీర్యాదులకు పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. సమస్యలపై ఎప్పటికప్పుడు ఫీర్యాదులకు తగిన సమాచారం అందిం చాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంటుందని అన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను ఎప్పటి కప్పుడు ప్రత్యేక చొరవతో చూపాలన్నారు. పెండింగ్ దరఖాస్తులను సాధ్య మైనంత త్వరగా పరిష్కారం మార్గం చూపాలని అధికారులను ఆదేశించారు. డిఆర్‌వో శ్రీనివాస్ రావు, వేములవాడ అర్‌డివో పవన్ కుమార్, ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులను పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

## - అదనపు కలెక్టర్ జి.వి.శ్యామప్రసాద్ లాల్



**కరీంనగర్ ప్రభాతవార్త:** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ జి.వి.శ్యామప్రసాద్ లాల్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 175 దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంతో దూరం నుండి వ్యయప్రయాసలకోర్చి సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్న ప్రతిఒకకరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలని అన్నారు. దరఖాస్తులతో వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యను గురించి తెలుసుకుంటు, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 175 దరఖాస్తులను స్వీకరించగా అందులో మున్సిపల్ కార్పొరేషన్‌కు 23, తహసిల్దార్ కొత్తపల్లి 14, కరీంనగర్ ఆర్డిఓ 12, తహసిల్దార్ హుజురాబాద్ 10, తహసిల్దార్ కరీంనగర్ రూరల్ 10 ఫిర్యాదులురాగా మిగిలిన శాఖలన్నింటికి కలిసి 106 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ ఆనంద్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.